# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 08 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 35/ పేజీలు : 8 / వెల : రూ.5/-



వచ్చే రెండు రోజులు చాలా జాగ్రత్తగా ఉండాలి!



## విద్యుత్ ఛార్జీల అంశంపై..
# అచ్చెన్నాయుడు–బొత్స మధ్య వాగ్వాదం

- కూటమి ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీలు వేసి ప్రజలపై భారం మోపుతోంది :ఎమ్మెల్సీ బొత్స
- అధికారపక్ష నేతలు తీవ్ర అభ్యంతం..వైకాపా పాలనలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు
- విమర్శించిన మంత్రి అచ్చెన్నాయుడు.. వైకాపా ఎమ్మెల్సీలు సభ నుంచి వాకౌట్
- వైకాపా సభ్యులు అవాస్తవాలు మాట్లాడుతున్నారు..సమాధానాలు వినే ధైర్యం వారికి లేదు : అచ్చెన్న

..2వ పేజీలో

# సర్కార్ గుడ్‌న్యూస్..!!

## ఇక బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు..!

- భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా రాబోయే అసెంబ్లీలో చట్టం తేవాలని నిర్ణయించాం
- ప్రభుత్వానికి ప్రత్యేక పాలసీ ఉండాలని తెలంగాణ పర్యాటక విధానం 2025-30ను ఆమోదించాం...
- ఐదేళ్లలో రూ.15 వేల కోట్లకు తగ్గకుండా పెట్టుబడులు, 3 లక్షల ఉద్యోగాలు వచ్చేలా నిర్ణయాలు తీసుకుంటాం
- 2024 పారాలింపిక్స్ కాంస్య పతక విజేత దీప్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం
- కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు, గురుకులాలకు 330 పోస్టులు మంజూరు : సీఎం రేవంత్‌రెడ్డి

రాష్ట్రంలోని విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలాగే ఈ సమావేశంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ మీడియాకు వెల్లడించారు..



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే ఎస్సీ వర్గీకరణ పై జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన సవరణ నివేదికను మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో బీసీ కుల గణన, రిజర్వేషన్ అంశాలపై మంత్రి వర్గం చర్చించింది. బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు ముసాయిదా బిల్లు మంత్రివర్గం ముందుకురాగా దానికి అమోదం తెలిపారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలకు వేర్వేరు బిల్లులకు తీర్మానం చేయాలని నిర్ణయించింది. గతంలో బీసీ రిజర్వేషన్లను 37 శాతానికి పెంచుతూ కేంద్రానికి పంపించిన తీర్మానాన్ని వెనక్కు తీసుకోనున్నట్లు క్యాబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ మీడియాకు వెల్లడించారు. ఒక తీర్మానం పెండింగ్‌లో ఉన్నప్పుడు మరో తీర్మానం చేయడం ..2వ పేజీలో

# విద్యార్థులకు గుడ్‌న్యూస్..!!

## వచ్చే నెల నుంచి వేసవి సెలవులు ఉండనున్నాయి

- సుమారు 45 రోజులకు పైగా పాఠశాలలు మూసి ఉంటాయి
- ఏపీలో ఏప్రిల్ 24 నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి
- తిరిగి జూన్ 12 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది
- ..అయితే ప్రభుత్వం అధికారికంగా ఇంకా వెల్లడించలేదు..
- ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయి..
- విద్యార్థుల భద్రత కోసం అధికారులు ఈ షెడ్యూల్‌ను నిర్ణయిస్తారు
- ఈ వేసవి చాలా తీవ్రంగా ఉంటుందని వాతావరణ నివేదికలు సూచిస్తున్నాయి
- అనేక జిల్లాల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉంది
- తీవ్రమైన పరిస్థితులు కొనసాగితే ప్రభుత్వం సెలవులను పొడిగించే అవకాశం

2లో

ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నందున విద్యార్థుల భద్రత కోసం అధికారులు ఈ షెడ్యూల్‌ను నిర్ణయిస్తారు. ఈ వేసవి చాలా తీవ్రంగా ఉంటుందని వాతావరణ నివేదికలు సూచిస్తున్నాయి. అనేక జిల్లాల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉంది. తీవ్రమైన పరిస్థితులు కొనసాగితే ప్రభుత్వం సెలవులను పొడిగించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది.



విద్యార్థులు వేసవి సెలవుల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలలో ఒంటిపూట బడులు ప్రారంభం కానుండగా, వచ్చే నెల నుంచి వేసవి సెలవులు ఉండనున్నాయి. వెలువడుతున్న వివిధ నివేదికల ప్రకారం.. సుమారు 45 రోజులకు పైగా పాఠశాలలు మూసి ఉంటాయి. అయితే ఏపీలో ఏప్రిల్ 24 నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి



## అనారోగ్యంతోనే..
# అసెంబ్లీకి నిమ్మల..

### సస్పెండ్ చేయించాలా అని చమత్కరించిన లోకేశ్

- ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది
- ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేస్తానంటే సస్పెండ్ చేయిస్తా..
- విశ్రాంతి తీసుకుంటారా?.. సభ నుంచి సస్పెండ్ చేయించాలా
- నిన్నటితో పోలిస్తే.. ఇవాళ ఆరోగ్యం బాగానే ఉంది అని నిమ్మల బదులిచ్చారు
- ప్రశాంత నిద్ర వల్లే ఆరోగ్యం కుదుటపడుతుంది : లోకేశ్

**అమరావతి:** ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మంత్రి నిమ్మల రామానాయుడు అనారోగ్యంతోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. సెలైన్ బాటిల్ చేతికి పెట్టినప్పుడు వినియోగించే కాన్యులాతో ఆయన సభకు వచ్చారు. ఈక్రమంలో మంత్రి నారా లోకేశ్ ఆయనతో సరదాగా మాట్లాడారు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేస్తానంటే సస్పెండ్ చేయిస్తానని చమత్కరించారు. విశ్రాంతి తీసుకుంటారా?.. సభ నుంచి సస్పెండ్ చేయించాలా అని వ్యాఖ్యానించారు. నిన్నటితో పోలిస్తే.. ఇవాళ ఆరోగ్యం బాగానే ఉంది అని నిమ్మల బదులిచ్చారు. ఆరోగ్యం సహకరించడంతోనే అసెంబ్లీకి వచ్చానని పేర్కొన్నారు. ప్రశాంత నిద్ర వల్లే ఆరోగ్యం కుదుటపడుతుందని నిమ్మలకు మంత్రి లోకేశ్ సూచించారు. ఆయన విశ్రాంతి తీసుకునేలా రూలింగ్ ఇవ్వాలని డిప్యూటీ స్పీకర్‌ను కోరారు.

## రాష్ట్ర చరిత్రలో తొలిసారి టీచర్ల సీనియారిటీ..
# జాబితా ప్రకటిస్తాం..!!

### బదిలీల కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తాం

- విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు
- వారిపై భారం ఉంటే సరిగా పాఠాలు చెప్పలేరు..
- ఐబీ స్కూళ్లు ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది
- వీటి ఏర్పాటుకు నివేదిక తెప్పిస్తామని రూ.5 కోట్లు ఖర్చు చేసింది
- 'వన్ క్లాస్ - వన్ టీచర్' విధానాన్ని నేను బలంగా విశ్వసిస్తా...
- ప్రస్తుతం కేవలం 1400 పాఠశాలల్లోనే ఈ విధానం ఉంది
- 10 వేల స్కూళ్లలో దీన్ని అమలు చేస్తాం..
- విద్యార్థులకు బ్యాగ్ బరువు తగ్గించేలా సంస్కరణలు తీసుకొస్తున్నాం
- వారికి నాణ్యమైన యూనిఫామ్ ఇస్తున్నాం..
- విద్యా రంగంలో సంస్కరణల కోసం అన్ని వర్గాలు కలిసి పనిచేయాలి
- అందరూ కలిసి పనిచేస్తే దేశానికే ఆదర్శంగా ఏపీ నిలుస్తుంది
- మంత్రి నారా లోకేశ్



**అమరావతి:** రాష్ట్ర చరిత్రలో తొలిసారి టీచర్ల సీనియారిటీ జాబితా ప్రకటిస్తామని, వారి బదిలీల కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసన సభలో ఆయన మాట్లాడారు. విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. వారిపై భారం ఉంటే సరిగా పాఠాలు చెప్పలేరని పేర్కొన్నారు. "ఐబీ స్కూళ్లు ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. వీటి ఏర్పాటుకు నివేదిక తెప్పిస్తామని రూ.5 కోట్లు ఖర్చు చేసింది. 'వన్ క్లాస్ – వన్ టీచర్' విధానాన్ని నేను బలంగా విశ్వసిస్తా. ప్రస్తుతం కేవలం 1400 పాఠశాలల్లోనే ఈ విధానం ఉంది. 10 వేల స్కూళ్లలో దీన్ని అమలు చేస్తాం. విద్యార్థులకు బ్యాగ్ బరువు తగ్గించేలా సంస్కరణలు తీసుకొస్తున్నాం. వారికి నాణ్యమైన యూనిఫామ్ ఇస్తున్నాం. విద్యా రంగంలో సంస్కరణల కోసం అన్ని వర్గాలు కలిసి పనిచేయాలి. అందరూ కలిసి పనిచేస్తే దేశానికే ఆదర్శంగా ఏపీ నిలుస్తుంది" అని నారా లోకేశ్ అన్నారు.

సూర్య

శనివారం 08 మార్చి, 2025


# విద్యార్థులకు గుడ్‌న్యూస్..!!



**(మొదటిపేజి తరువాయి)** జూన్ 12 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యా క్యాలెండర్ ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు 45 రోజులకుపైగా మూసి ఉండనున్నాయి. అయితే ప్రభుత్వం అధికారికంగా ఇంకా వెల్లడించలేదు. ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నందున విద్యార్థుల భద్రత కోసం అధికారులు ఈ షెడ్యూల్‌ను నిర్ణయిస్తారు. ఈ వేసవి చాలా తీవ్రంగా ఉంటుందని వాతావరణ నివేదికలు సూచిస్తున్నాయి. అనేక జిల్లాల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉంది. తీవ్రమైన పరిస్థితులు కొనసాగితే ప్రభుత్వం సెలవులను పొడిగించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. పునఃప్రారంభ తేదీలో ఏవైనా మార్పులకు సంబంధించి అధికారిక నోటిఫికేషన్‌లతో తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు గమనించాల్సి ఉంటుందని సూచించారు. ఇంతలో విద్యాపరమైన అంతరాయాలను నివారించడానికి వేసవి సెలవులకు ముందే సిలబస్‌ను పూర్తి చేయాలని విద్యా అధికారులు పాఠశాలలను ఆదేశించినట్లు తెలుస్తోంది. విద్యార్థులు, తల్లిదండ్రులు షెడ్యూల్‌లో ఏవైనా తదుపరి సూచనలు లేదా మార్పుల కోసం వారి సంబంధిత పాఠశాలలను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# సర్కార్ గుడ్‌న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** కుదరనందువల్ల ఇందుకు నిర్ణయించామని అన్నారు. ప్రభుత్వం చెప్పినట్లు బలహీనవర్గాలకు 42% రిజర్వేషన్లు కల్పించేలా చట్టాన్ని తీసుకువచ్చి.. అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు విద్యా, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ల అమలుకు రెండు వేర్వేరు తీర్మానాలు ప్రవేశపెట్టి అసెంబ్లీలో ఆమోదిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా వెల్లడించారు. అలాగే ఎస్సీ వర్గీకరణపై చట్టం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా రాబోయే అసెంబ్లీలో చట్టం తేవాలని నిర్ణయించామని, ఆ మేరకు ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపామని అన్నారు. అలాగే ప్రభుత్వానికి ప్రత్యేక పాలసీ ఉండాలని తెలంగాణ పర్యాటక విధానం 2025-30ను ఆమోదించామన్నారు. దీని కింద రాష్ట్రంలోని 27 ప్రత్యేక కేంద్రాలను అభివృద్ధి చేసి, ఐదేళ్లలో రూ.15 వేల కోట్లకు తగ్గకుండా పెట్టుబడులు, 3 లక్షల ఉద్యోగాలు వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. 2024 పారాలింపిక్స్ కాంస్య పతక విజేత దీప్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు, గురుకులాలకు 330 పోస్టులు మంజూరు చేసినట్లు తెలిపారు.



### విద్యుత్ ఛార్జీల అంశంపై..

# అచ్చెన్నాయుడు–బొత్స మధ్య వాగ్వాదం

**కూటమి ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీలు వేసి ప్రజలపై భారం మోపుతోంది :ఎమ్మెల్సీ బొత్స**

**అధికారపక్ష నేతలు తీవ్ర అభ్యంతం..వైకాపా పాలనలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు**

**విమర్శించిన మంత్రి అచ్చెన్నాయుడు.. వైకాపా ఎమ్మెల్సీలు సభ నుంచి వాకౌట్**

**వైకాపా సభ్యులు అవాస్తవాలు మాట్లాడుతున్నారు..సమాధానాలు వినే ధైర్యం వారికి లేదు : అచ్చెన్న**

విద్యుత్ ఛార్జీల అంశంపై ఏపీ శాసనమండలిలో అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం జరిగింది. కూటమి ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీలు వేసి ప్రజలపై భారం మోపుతోందని



ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించడంతో అధికారపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. వైకాపా పాలనలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. దీంతో అధికార, విపక్ష నేతల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో వైకాపా ఎమ్మెల్సీలు సభ నుంచి వాకౌట్ చేశారు. వైకాపా సభ్యులు అవాస్తవాలు మాట్లాడుతున్నారని, సమాధానాలు వినే ధైర్యం వారికి లేదని అచ్చెన్న విమర్శించారు.

### కేంద్రీయ విద్యాలయాల్లో

# ఒకటో తరగతి అడ్మిషన్లు..

**ఆన్‌లైన్ దరఖాస్తులు**

**కేంద్రీయ విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతి నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలైంది. ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. మిగిలిన తరగతులకు ఆయా కేంద్రీయ విద్యాలయాలకు వెళ్లి నేరుగా దరఖాస్తులు సమర్పించాలి. ముఖ్యమైన తేదీలు ఈ కింద చెక్ చేసుకోవచ్చు..**




దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల్లోని కేంద్రీయ విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతి నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి అడ్మిషన్ నోటిఫికేషన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్) విడుదల చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, వాటి అనుబంధ సంస్థలు, రక్షణ రంగ సంస్థల్లో పనిచేస్తున్నవారి పిల్లలు, తల్లిదండ్రులకు ఏకైక సంతానంగా ఉన్న బాలికలకు తొలి ప్రాధాన్యం ఉంటుంది. ఎలాంటి ప్రవేశ పరీక్ష ఉండదు. అర్హత ఉన్న వారు ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. కేంద్రీయ విద్యాలయాల్లో 1 నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి ఎస్సీ అభ్యర్థులకు 15 శాతం, ఎస్టీ అభ్యర్థులకు 7.5 శాతం, ఓబీసీ అభ్యర్థులకు 27 శాతం, దివ్యాంగులకు 3 శాతం చొప్పున సీట్ల రిజర్వేషన్ ఉంటుంది. అన్ని కేంద్రీయ విద్యాలయాలకు ఇది వర్తిస్తుంది. ఒకటో తరగతిలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులకు మార్చి 31 నాటికి వయసు 6 నుంచి 8 ఏళ్ల మధ్య ఉండాలి. రెండో తరగతి ప్రవేశానికి 7-9 ఏళ్ల మధ్య, మూడు, నాలుగో తరగతులకు 8-10, 5వ తరగతికి 9-11, ఆరుకు 10-12, 7వ తరగతికి 11-13, 8వ తరగతికి 12-14, 9వ తరగతికి 13-15, 10వ తరగతికి 14-16 ఏళ్ల మధ్య నిర్దేశించిన మేరకు తప్పనిసరిగా వయోపరిమితి ఉండాలి. రిజర్వుడ్ కేటగిరీ విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఒక్కో కేంద్రీయ విద్యాలయలో తరగతికి రెండు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్‌కు 40 చొప్పున సీట్లు ఉంటాయి. రెండు సెక్షన్లు ఉండటంతో ప్రతి కేంద్రీయ విద్యాలయలో ఒక్కో తరగతికి 80 మందికి ప్రవేశం అవకాశం ఉంటుంది.

**ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుందంటే..** ఒకటో తరగతి ప్రవేశాలు ఆన్‌లైన్ లాటరీ సిస్టమ్ ద్వారా ఎంపిక చేస్తారు. రెండు నుంచి 8వ తరగతి వరకు ప్రవేశాలకు ఎలాంటి ప్రవేశ పరీక్షలు ఉండవు. ప్రయారిటీ కేటగిరీ సిస్టం ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్ల సంఖ్య కంటే దరఖాస్తులు ఎక్కువగా వస్తే మాత్రం లాటరీ సిస్టం ఎంపిక చేస్తారు. 9వ తరగతిలో ప్రవేశాలకు మాత్రం ప్రవేశ పరీక్ష ఉంటుంది. 11వ తరగతిలో ప్రవేశాలకు పదోతరగతి మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు. పదో తరగతిలో మిగిలిన సీట్లు ఉంటేనే ప్రవేశాలు ఉంటాయి. ఇక 11వ తరగతి ప్రవేశాలకు రిజిస్ట్రేషన్లు పదో తరగతి ఫలితాలు వెల్లడైన తర్వాత పది రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. అలాగే 20 రోజుల్లోపు ఎంపికైన వారి జాబితాను వెల్లడిస్తారు. ఒకటో తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. ఇక రెండు ఆపై తరగతులకు మాత్రం ఆఫ్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. అంటే ఆయా కేంద్రీయ విద్యాలయాలకు వెళ్లి నేరుగా దరఖాస్తులు అందజేయాల్సి ఉంటుంది.

### ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ నేతలతో

# కేసీఆర్ సమావేశం..

**ఆ విషయంలో దిశానిర్దేశం**

**ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం అయ్యారు. సహావేశానికి కేటీఆర్, హరీష్, కవిత, పద్మారావు హాజరయ్యారు. నిరంజన్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, పువ్వాడ అజయ్ కూడా కేసీఆర్‌తో భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై చర్చించినట్లు తెలుస్తోంది.**



ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం అయ్యారు. సహావేశానికి కేటీఆర్, హరీష్, కవిత, పద్మారావు హాజరయ్యారు. నిరంజన్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, పువ్వాడ అజయ్ కూడా కేసీఆర్‌తో భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై చర్చించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ బహిరంగసభకు కేసీఆర్ ప్లాన్ చేశారు. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో BRS ప్రతినిధుల సమావేశం ఉంటుంది. సిల్వర్ జూబ్లీ పేరుతో హైదరాబాద్ లేదా వరంగల్‌లో బహిరంగ సభకు ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం. ఇక చాలా రోజుల తర్వాత గులాబీ బాస్ కేసీఆర్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరవుతున్నారు. గత బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు మాత్రమే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ తర్వాత మీడియా పాయింట్ వద్ద మాట్లాడి వెళ్లిపోయారు. ఒకరోజు అసెంబ్లీకి వచ్చి మొహం చాటేసారని అధికార పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఈనెల 9 నుంచి జరిగే తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ అధినేత పాల్గొంటారని గులాబీ వర్గాలంటున్నాయి. %బాదీజ%, కాళేశ్వరం, అప్పుల విషయంలో ప్రభుత్వ తీరును సభ సాక్షిగా కేసీఆర్ ఎండగడతారంటున్నారు బీఆర్ఎస్ నేతలు. దమ్మ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి కేసీఆర్ అంటూ కాంగ్రెస్ నేతలు సవాల్ చేయడం.. మరోవైపు బీఆర్ఎస్ అధినేత సభకు రావడం లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడం.. అనర్హత హెచ్చరికలు కూడా కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లేందుకు కారణాలుగా చెబుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఏడాదిన్నర కాలంగా మూడుసార్లు మాత్రమే తెలంగాణ భవన్‌లో సమావేశాలు నిర్వహించారు. రెండు వారాల క్రితం జరిగిన సమావేశంలోప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రకటించారు కేసీఆర్. పార్టీ ఆవిర్భావించి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

### వచ్చే రెండు రోజులు చాలా

# జాగ్రత్తగా ఉండాలి!

**కుదిరితే బయటకు రాకండి**

**తెలంగాణలో వేసవి తీవ్రత పెరుగుతోంది. ఉత్తర, ఈశాన్య గాలుల ప్రభావంతో వేడి పెరుగుతోంది. రానున్న రోజుల్లో మరింత తీవ్రత పెరిగే అవకాశం ఉంది. మధ్యాహ్నం సమయంలో బయట తిరగకుండా ఉంటే మంచిది. ఎండలో పనిచేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలి. వడదెబ్బను నివారించడానికి సరైన చర్యలు తీసుకోవాలి. వాతావరణ శాఖ హెచ్చరికలను పాటించాలి.**

బతుకుదెరువు కోసం ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టి, ఏదో ఒక పని చేసుకోవాల్సింది. అయితే బయటికి పని మీద వెళ్లే వాళ్లు సమ్మర్‌లో ఎక్కవగా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఎందుకంటే ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకుండా ఎండకు వెళ్తే ఇబ్బందులు తప్పవు. అయితే రానున్న రెండు రోజులు మరింత జాగ్రత్తగా ఉండాలని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో వీస్తున్న ఉత్తర, ఈశాన్య గాలులు ప్రభావంతో రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరిగింది. రాగల రెండు రోజుల తర్వాత ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మార్చి చివరి రెండు వారాలు అధికమైన ఉష్ణతాపంతో పాటు వడగాలులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. కానీ ప్రస్తుతం మొదటి వారం నుంచి ఉష్ణతాపంలో క్రమేపి పెరుగుదల కనిపిస్తుంది. ఎక్కువగా జనసాంద్రత పెరగడం.. కాంక్రీట్ ఫ్లాట్ ఫార్మ్ తోపాటు ఎక్కడ చూసినా అపార్ట్మెంట్స్ నేచర్ పెరగడం దానితోపాటు ఇండస్ట్రీస్ పెరుగుదల, ఇండస్ట్రీస్ నుంచి వెలువడే వ్యర్థాలు వాటితోపాటు అనునిత్యం వాడే వెహికల్స్ వల్ల గాలిలో ఎక్కువ నత్రజని శాతం పెరిగిపోతుంది. అలాగే సహజ వనరుల ఉపయోగం అధికంగా ఉండటం వల్ల భూ వాతావరణం అధికంగా వేడెక్కుతుందంటున్న వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు వెల్లడించారు. అందుకే వీలైనంత వరకు మధ్యాహ్న సమయంలో బయట తిరగకపోవడం ఉత్తమం. అత్యవసరం అయితే తప్పా, మిగతా పనులు ఉదయం, సాయంత్రం వేళల్లో చేసుకుంటే మంచిది.



## నాగార్జున వర్సిటీ పరిధిలోని బీఎడ్ కళాశాలలో ప్రశ్నపత్రం లీక్

**గుంటూరు (ఏఎన్‌యూ):** నాగార్జున వర్సిటీ పరిధిలోని బీఎడ్ కళాశాలలో జరుగుతున్న మొదటి సెమిస్టర్ ప్రశ్నపత్రం అరగంట ముందుగానే సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. గుంటూరు జిల్లాలోని డెల్టా ప్రాంతానికి చెందిన ఓ కళాశాల యాజమాన్యం ప్రశ్నపత్రాన్ని లీక్ చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 6 నుంచి మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. నిన్నటి ప్రశ్నపత్రం కూడా అరగంట ముందుగానే బయటకు వచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై ఏఎన్‌యూ పీజీ పరీక్షల సమన్వయకర్త ఆచార్య సుబ్బారావును వివరణ కోరగా.. వివరాలు తెలియవని చెప్పారు. అరగంట ముందు సీడీ ద్వారా ప్రశ్నపత్రం రిలీజ్ చేశారని.. అది ఎలా బయటకు వెళ్లిందో తెలియదని ఆయన పేర్కొన్నారు.

## గుంటూరులో డ్రోన్ల వినియోగంతో ట్రాఫిక్‌కు చెక్..!



గుంటూరు నగరవాసులను ఇబ్బంది పెడుతున్న ట్రాఫిక్ పద్మవ్యూహానికి పోలీసులు డ్రోన్ వినియోగంతో చెక్ పెడుతున్నారు

### మహిళలు రాజకీయాల్లో రావాలంటే...

# ఆ.. త్యాగం చేయాల్సిందే: ఎంపీ డీకే అరుణ

**బీజేపీ ఆఫీస్ లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మహిళా కార్యకర్తలకు ఎంపీ డీకే అరుణ దిశానిర్దేశం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ తరపున మహిళలకు ఎక్కువ సీట్లు ఇప్పించాలని డీకే అరుణను మహిళా మోర్చా నేతలు కోరగా.. నవ్వుతూ రాష్ట్ర నాయకత్వం మీకు సీట్లు ఇస్తారు.. గెలిస్తే స్వీట్స్ కూడా ఇస్తారంటూ స్పందించారు.**

రాజకీయాల్లో పురుషుల ఆధిక్యత ఎక్కువ అవుతుందనే.. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కోసం ఏళ్ల తరబడి పోరాటం సాగింది. ఇటీవల మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంతో చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత పెరుగుతుందనే నమ్మకం ఏర్పడింది. ఈ బిల్లు ఆశతో రాజకీయాల్లో అవకాశాలు మెండు అనే నమ్మకం సగటు మహిళా కార్యకర్తలకు పెరిగింది. ఈ నేపథ్యంలో మహిళ దినోత్సవ వేళ.. రాజకీయాల్లోకి రావాలన్నా, రాణించాలన్న ఎం చేయాలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**కుటుంబ జీవితాన్ని త్యాగం చేయాల్సిందే: డీకే అరుణ**

రాజకీయాల్లోకి వచ్చే మహిళలు ఫస్ట్ ఫ్యామిలీ లైఫ్‌ను త్యాగం చేయాలని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు డీకే అరుణ అన్నారు. రాజకీయాల్లోకి వచ్చాక ఫ్యామిలీకి టైమ్ కేటాయించే వీలు ఉండదన్నారు. 24 గంటల పాటు ప్రజా సేవ కోసం కష్టపడితేనే రాజకీయాల్లో రాణించగలమని చెప్పారు. మహిళలు ముఖ్యంగా రాజకీయాల్లోకి వచ్చాక ఎందుకు వచ్చామా అనే ఆలోచన చేయకుండా ఉండాలంటే ముందే అన్నిటికి ఓకే అనుకుంటేనా పాలిటిక్స్ లో అడుగుపెట్టాలన్నారు. బీజేపీ ఆఫీస్ లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మహిళా కార్యకర్తలకు ఆమె ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ఆరోగ్యం ముఖ్యమని.. అది బాగుంటేనే ఏదైనా చేయగలమని చెప్పారు. మహిళలు పనుల్లో పడి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయవద్దని సూచించారు.



**సీట్లు ఇస్తారు.. గెలిస్తే స్వీట్లు ఇస్తారు..** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ తరపున మహిళలకు ఎక్కువ సీట్లు ఇప్పించాలని డీకే అరుణను మహిళా మోర్చా నేతలు కోరగా.. నవ్వుతూ రాష్ట్ర నాయకత్వం మీకు సీట్లు ఇస్తారు.. గెలిస్తే స్వీట్స్ కూడా ఇస్తారంటూ స్పందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను సందర్శించిన
# ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్

**చింతలపూడి మార్చి 07 సూర్య న్యూస్** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోన్ 2,ఆర్ జె డి రీజెనల్ జయింట్ డైరెక్ట్ డా. ఎస్ శోభారాణి ఈ పర్యటనలో భాగం గా కళాశాల



మౌలిక సదుపాయాలు మరియు విద్యా సదుపాయలు పరిశీలన చేసి అభినందిస్తు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.కళాశాల గురించి మాటలాడుతు నాక్ పరిసిలన లో బిం గ్రేడ్ వచ్చినందుకు కళాశాల ఆధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిని మరియు కళాశాల ప్రిన్సిపాల్ అయిన డా పి. శ్రీనివాసరావు ను అభినందించడం జరిగింది.అలాగే నాక్ బృందం సందర్శన సందర్భంగా అభివృద్ధి కార్యక్రమములు పర్యవేక్షించారు. కళాశాల సిబ్బంది సమావేశం లో కళాశాల ప్రిన్సిపాల్ రాసిన ఖమ్మం జిల్లా ఆదివాసీ విజ్ఞానం అనే పుస్తకం ను ఆవిష్కరించారు. అనంతరం కళాశాల సెంట్రల్ లైబ్రరీ లో సోల్ సాఫ్ట్వేర్ ను లాంచ్ చేయడం జరిగింది. కళాశాల లైబ్రేరియన్ ఎం.సుందర్ సోల్ సాఫ్ట్వేర్ స్టూడెంట్స్ స్టాఫ్ కు ఏలా యూజ్ అవుతుంది అనేది మేడం కు వివరించి చెప్పడం జరిగింది.ఈ పర్యటనలో ఆర్జేడీ తో వారి శిబ్బంది కళాశాల ఆఫీసు ను పరిశీలించి తగు సూచనలు మరియు సలహాలు ఇచ్చారు.

## జన ఔషధీలతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ

**కాకినాడ బ్యూరో మార్చి 07 సూర్య న్యూస్ :** పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ నిమిత్తం ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రం ఆధ్వర్యంలో




నడిచే జన ఔషధ (జనరిక్) మందుల దుకాణాలలో విక్ర యించే మందులు ఎంతగానో ఉప యోగపడతాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జన ఔషధ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి జనరిక్ ప్రయోజనాలను హాజరైన రోగులకు, నర్సింగ్ విద్యార్థులకు, సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జన ఔషధ మందుల దుకాణాలలో ఉన్న మందులు తక్కువ ఖర్చుతోనే లభిస్తాయన్నారు. కేంద్రం ఆరోగ్య రంగంలో ఖర్చు తగ్గించడం కోసం దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఔషధాల వినియోగాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఫార్మసీ డిగ్రీ చదువుకున్న విద్యార్థులకు జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు కేంద్రం ఒక పథకాన్ని ప్రవేశపెట్టిందని దాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఈ దుకాణం ఏర్పాటుకు కేంద్రం ఐదు లక్షలు ఇస్తుందని ఎస్సీ, ఎస్టీలకు అయితే మరో రెండు లక్షల అదనంగా ఇస్తుందని ఎంపీ చెప్పారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న జనరిక్ మందుల దుకాణం మరింత విస్తరించాలని ఇంకా దానికి కొంత స్థలం కేటాయిస్తే మరో దుకాణం ఏర్పాటు నిమిత్తం తన ఎంపీ ల్యాండ్స్ ద్వారా నిధులను కేటాయిస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ ఆసుపత్రిలోని, ప్రైవేట్ వైద్యులు జనరిక్ మందులను రోగులకు రాయాలని సూచించారు. అప్పుడే జనరిక్ మందులు వినియోగం పెరుగుతుందని చెప్పారు. ఇంగ్లీష్ మందుల మాదిరిగానే జనరిక్ మందులు ఒకే రసాయన పదార్థాలు, మోతాదు, రూపం, ఫలితాలు ఒకేలా పనిచేస్తాయని పద్మశ్రీ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె నరసింహ నాయక్, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్ లావణ్య కుమారిలు జనరిక్ ఔషధ మందుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు ఎంపీఆర్ విఠల్, శ్రీనివాసన్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎన్ సంధ్యారాణి, సిఎస్ఆర్ ఎంఓ ఎన్ రాజకుమారి, ఏఆర్ఎంఓ యండమూరి లావణ్య, జనరిక్ దుకాణ నిర్వాహకుడు నాగిరెడ్డి సూరిబాబు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనరిక్ మందుల వినియోగాన్ని సూచించే బ్రోచర్లను ఆవిష్కరించారు.

## టిడిపి కూటమి వార్షిక బడ్జెట్
# కూతల,కోతల,పిట్టల దొర బడ్జెట్

**ఇది త్రాగుబోతుల బడ్జెట్, అప్పుల బడ్జెట్**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డా.నర్రెడ్డి తులసి రెడ్డి**

**పులివెందుల మార్చి 07సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ కూతల,కోతల,అప్పుల, త్రాగుబోతుల బడ్జెట్ అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్



పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు.శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మొత్తం బడ్జెట్ రు3,22,359 కోట్ల లో రు 1,04, 383కోట్లు అప్పు అన్నారు. గతంలో వైకాప్రభుత్వం శక్తికి మించి అప్పు చేసిందని చెప్పిన కూటమి ప్రభుత్వం అంతకు మించి అప్పు చేయడం విడ్డూరం.కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. కేంద్రం లో,రాష్ట్రంలో కూటమి అధికారంలో వున్నప్పటికీ కేంద్రం నుండి గ్రాంట్లు తేవడం లో చంద్ర బాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమయింది.2023 -24 ఆర్థిక సంవత్సరం లో వైకాపా పాలనలో కేంద్రం నుండి రు 34,702 కోట్లు గ్రాంట్ రాగా 2024-25 లో కూటమి పాలనలో రు 21,966 కోట్లు మాత్రమే రావడం శోచనీయం.సాగునీటి రంగాన్ని చంద్ర బాబు ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు మొత్తం బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించేవి. 2025-26 బడ్జెట్ లో కేవలం 4 శాతం మాత్రమే కేటాయించడ మయింది.నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయించక నిరుద్యోగ యువతను మోసగించింది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీకి నిధులు కేటాయించ లేదు మహా శక్తి పథకానికి నిధులు కేటాయింపు లేదు. తల్లికి వందనం పథకానికి అరకొర నిధుల కేటాయింపు.అన్నదాత సుఖీ భవ పథకానికి సరిపడ నిధులు కేటాయించ లేదు.సూపర్ సిక్స్ హామీల కు మొండి చెయ్యి చూపిన టిడిపి కూటమి ప్రభుత్వానికి అధికారం లో వుండే నైతిక అర్హత లేదని తులసి రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో పులివెందుల నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటేష్ నాగరాజు, శివ, అమర్, ఉత్తన్న, రాజు,ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడండి

**ప్రత్యేక అధికారి జీవి. రమణారెడ్డి**

**హొళగుంద మార్చి 07 సూర్య న్యూస్:** వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ప్రత్యేక అధికారి జివి రమణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన స్థానిక ఎంపీడీవో విజయ లలిత, ఈవోపీఆర్డి చక్రవర్తి, మరియు వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ రకాల సర్వేలలో మండలం చాలా వెనకబడి ఉందని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన హౌస్ హెూల్డ్ మ్యాపింగ్, మిస్సింగ్ సిటిజన్,ఎంప్లాయి, జియో టాకింగ్, ఆధార్ సీడింగ్, నాన్ రెసిడెన్స్ ఆఫ్ ఏపీ, టాక్స్ సర్వే, వర్క్ ఫ్రం హెూం సర్వే, లెదర్ ఆక్సిజన్ సర్వే, ఎం ఎస్ ఎం ఈ సర్వే, ఈ కేవైసీ, తదితర సర్వేలను సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు ,పంచాయతీ సెక్రటరీలు త్వరితగతిన చేసి ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు అందించాలన్నారు. అంతేకాకుండా వెల్ఫేర్ అసిస్టెంట్లు వారంలో రెండుసార్లు మండలంలోని ఆయా పాఠశాలలను తనిఖీ భావించి శానిటేషన్, మరియు ఇతర



విషయాలను పరిశీలించాలన్నారు. ముఖ్యంగా ఈ వేసవిని దృష్టిలో ఉంచుకొని వేసవి 3 నెలలు అన్ని గ్రామాలలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. నీరు అందని చోట టాంకర్లతోనైనా ప్రజలకు నీటిని అందించాలని ఆర్డబ్ల్యూఎస్, మరియు సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. అయితే ప్రస్తుతం నెరనికి ,తాండ, కొత్తపేట ,సుళువాయి, తదితర గ్రామాలలో తాగునీటి సరఫరా సరిగా అందటం లేదని ఫిర్యాదులు అందడంతో సంబంధిత శాఖ అధికారులు దానిపై చర్యలు తీసుకోవాలని, పంచాయతీ సెక్రటరీలు గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలపై పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 0 నుండి 6 సంవత్సరాల లోపు చిన్నారులకు ఆధార్ సీడింగ్ తప్పనిసరిగా చేయించేలా ఐసిడిఎస్ సూపర్వైజర్ షీబారాణి ప్రత్యేకంగా అంగన్వాడీలకు సూచించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్ గౌడ్, రంగస్వామి ,రాజ్ కుమార్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ


**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 07 సూర్య న్యూస్ :** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున (ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి



అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 13 న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది.అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

## పాస్ గ్యారెంటీ అని నమ్మ బలిగించి విద్యార్థులకు...
# టోకరా పెడుతున్న ఓపెన్ ఇంటర్ నిర్వాహకులు

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 07 సూర్య న్యూస్ :** జిల్లాలోని ప్రతి ఒక్క నియోజకవర్గ మరియు మండలాల విద్యాశాఖ అధికారులు మా చేతుల్లో ఉన్నారని మేమెంత చెబితే అంతేనని



విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను నమ్మించి మాస్ కాపీయింగ్ చేపిస్తామని వేలకు వేలు ఫీజులు వసూలు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఓపెన్ ఇంటర్ నిర్వాహకులు ఓపెన్ ఇంటర్ విద్యార్థుల తల్లిదండ్రులు ఓపెన్ ఇంటర్ నిర్వాహకులు ఎక్కడ కనబడతారా అని సెంటర్ల చుట్టూ పాహరా కాస్తూ వారిని కనబడిన చోటే నిలదియ్యాలని వారి ఆవేశంలో తెలుస్తోంది, విద్యార్థుల భవిష్యత్తుతో మనీ మనీ ఆటలు ఆడుతూ వారి సొమ్ము కాజేసి సప్లమెంటరీ కథలు చెప్తున్న నిర్వాహకులకు మరియు నిర్వాహకులకు రేపటి కోసం. రేపటి కోసం అనే మాటలు చెప్పి సెంటర్ల చొప్పున నిర్వాహకుల వద్ద కాసులు వాసూలు చేసి జేబులేంటి సూటుకేసులనే నింపేసుకున్న అధికారుల ఆట కట్టించే నిజాయతీ గల అధికారి కోసం ఎదురు చూస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రుల మనోవేధనలో తెలుస్తుంది.సంబంధిత అధికారుల వల్ల న్యాయం జరగకపోతే ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య వారు లేదా వయా తాడేపల్లి నియర్ మంత్రి నారా లోకేషే మాకు దిక్కన్నట్లు ప్రస్థుతం ఓపెన్ ఇంటర్ నిర్వాహకుల చేతిలో మోసపోయిన విద్యార్థుల తల్లితండ్రులకు కనబడుతున్నట్లు బాధిత విద్యార్థుల తల్లితండ్రుల కాసులు పోయినవనే బాధ భావాలలో తెలుస్తుంది.


## ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం పరీక్షలకు
# 3 విద్యార్థులు గైర్హాజరు

**పరిశీలనకు వచ్చిన సిట్టింగ్ స్క్వాడ్ లక్ష్మన్న**

**హొళగుంద మార్చి 07 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలలో ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుక్రవారం గణితము ,వృక్ష శాస్త్రము, పౌరశాస్త్రము విషయాలలో పరీక్షలు నిర్వహిం చబడుతున్నాయని ఇందుకు మొత్తం మీద 169 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, అందులో 3 విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరవగా 166 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఆమె పేర్కొన్నారు. అందులోనూ పరీక్షల నిర్వహణ సమయంలో సిట్టింగ్ స్క్వాడ్ గా లక్ష్మన్న హాజరై పరీక్షలు ముగిసేంతవరకు స్థానికంగా ఉండి పరిశీలన చేశారన్నారు. పరీక్షలు పకడ్బందీగా జరుగుటకు స్థానిక ప్రొబేషనరీ ఎస్సై మహబూబ్ బాషా పోలీసులు పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## నివాళులర్పించిన కూటమి నేతలు

**పామిడి మార్చి07 సూర్య న్యూస్ :** మండలం లో కొట్టాల గ్రామం నందు జనసేన మండల నాయకుడు కొట్టాల సూర్యనారాయణ వదిన కోవెలదిన్నె సారమ్మ ఆరోగ్యంతో మరణించడం జరిగింది, విషయం తెలుసుకున్న గుంత కల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుమ్మనూ రు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి కూటమి నాయకులు జి. కొట్టాల గ్రామానికి వెళ్లి సారమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గుమ్మనూరు



జయరాం అసెంబ్లీ సమావేశం లో ఉన్నందున్న తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ సూరి కుటుంబాన్ని పరామర్శించాలని తమకు తెలిపారు.ఈ కార్యక్రమం లో కత్రిమల ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాస రెడ్డి, కరూరు శివశంకర్, వడ్డే శివ, జనసేన రాము,జనసేన సూర్యనారాయణ, జనసేన రాజు , ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మణుగూరు మార్చి 07 సూర్య న్యూస్:** సింగరేణి ఉన్నత పాఠశాల పివి కాలనీ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పాఠశాల హెచ్ఎం స్వరూప రాణి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినీలను, ఉపాధ్యాయేతర సిబ్బందిని సన్మానించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రథమ మహిళ ఐన హెచ్ఎం స్వరూప రాణిని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎంతో ఘనంగా





సన్మానించారు. అదేవిధంగా స్త్రీలు పురుషులతో పాటు సమానత్వాన్ని పొందిన ఈ రోజును పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయినిలకు కూడా ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళల గొప్పతనం గురించి పాఠశాల హెచ్ఎం ఈజీ స్వరూప రాణి మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ మనకు జన్మనిచ్చిన తల్లికి మనమందరం రుణపడి ఉండాలని తెలియజేశారు. అనంతరం మహిళల గొప్పతనం గురించి ఉపాధ్యాయులు ప్రసంగించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయిని కళ్యాణి, వేణు, కృష్ణ బాబు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి సిద్ధమైన వ్యవసాయంతో సత్ఫలితాలు సాధ్యం

**-వెంకటరామరాజు,సుదర్శన్ రెడ్డి**

**రైల్వే కోడూరు మార్చి0 7 సూర్య న్యూస్:** గోమాత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ మంచి సత్ఫలితాలు వస్తున్నాయని గోమాత సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు పులుపుతూరి సుదర్శన్ రెడ్డి గోమాత సేవా ట్రస్ట్ సలహాదారులు మాజీ వాయిస్ సైనికుడు గంగరాజు వెంకట్రామరాజు తెలిపారు మార్చి 7వ తేదీ శుక్రవారం ఉదయం గోమాత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మీడియా వేదికగా గోమాత సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు సుదర్శన్ రెడ్డి





అడ్వైజర్ వెంకటరామరాజు మాట్లాడుతూ జీవ అమృతం ద్రవ రూపంలోనూ ఘన రూపంలోనూ పంటలకు అందించడం ద్వారా రాబట్ట వచ్చునన్నారు నేటి దినాలలో రైతు అధిక దిగుబడుల కోసం ఎగబడుతూ కృత్రిమ రసాయనాల వాడకానికి బానిసగా మారి పరోక్షంగా ప్రజల ఆరోగ్యాలను విస్మరించి లాభాలపేక్ష కోసం అధిక దిగుబడుల కోసం కృత్రిమ వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు గాని పరోక్షంగా ప్రజల ఆరోగ్యాన్ని క్షీణింప చేయడంలో రైతులు కారకులుగా మిగలడమే అన్నారు ప్రకృతి వ్యవసాయంలో గోమలం గోమూత్రం తో ప్రకృతి సిద్ధంగా జీవామృతాన్ని ఘన రూపంలో గానీ ఘనరూపంలో గానీ ద్రవ రూపంలో ఉదాహరణకు మామిడి చెట్టు కు ఘన రూపంలో అయితే ఒక ఉండను ప్రవరూపంలా అయితే 100 ఎమ్మెల్ వేరు మధ్యలో చెట్టుకు మామిడి చెట్టు కు వేరు మధ్యలో అందించినట్లయితే చెట్టు ఆరోగ్యంవంతంగా ఎదిగి సత్ఫలితాలు అందిస్తుందని అన్నారు ముఖ్యంగా జీవామృతం తయారీలో పకృతి సిద్ధంగా పండించిన శెనగపిండి బెల్లం దేశీ ఆవుల మలం మూత్రం మాత్రమే వాడాలన్నారు కృత్రిమ ఎరువులను వాడి పండించిన పంటకి ప్రకృతి సిద్ధంగా పండించిన పంట ఎదుగుదలను గోమాత క్షేత్రంలో మీడియా వేదికగా చూపిస్తూ తెలిపారు ప్రకృతి సిద్ధంగా పండించిన తుంగ అధికంగా ఏపుగా ఆరోగ్యకరంగా పెరిగిందని కృత్రిమ రసాయన ఎరువులను వాడి పండించిన దొంగ సరిగా ఎదగలేదని బేధాభిప్రాయాలను చూపించారు భూమికి గోవుకి ప్రకృతిపంటకి మనిషికి చతురస్ర కోణంలో సంబంధాలు స్పష్టం చేశార కృత్రిమ రసాయన ఎరువుల వాడేటువంటి రైతులను ప్రకృతి సిద్ధంగా వ్యవసాయం చేసేందుకు ప్రోత్సహించి ప్రజలకు మంచి పంటను అందించి పంటతో పాటు వారి ఆరోగ్యాలను కాపాడటమే లక్ష్యంగా సేవలందిస్తానని వాయు సైనికుడు గంగరాజు వెంకట రామరాజు తెలిపారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా దోషులను
# కఠినంగా శిక్షించాలి

**శాసనసభలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**

**కాకినాడ బ్యూరో మార్చి07సూర్య న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పేదవాడికి అంద వలిసిన రేషన్ బియ్యాన్ని కాకినాడను కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు అక్రమంగా తర లించిన దోషులను కఠినంగా శిక్షించాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొం డబాబు గురువారం శాసన సభలో ప్రశ్నోత్తర సమయంలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లా డుతూ పేదవాడికి అందవలసిన రేషన్ బియ్యాన్ని గత వైసిపి ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి కాకినాడ మాజీ ఎమ్మెల్యే



ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కలిసి లక్షల టన్నుల బియ్యాన్ని కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించి వేల కోట్ల రూపాయలను ప్రభుత్వ ప్రజాధనాన్ని దోచుకున్నారని సివిల్ సప్లై చైర్మన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తన కుటుంబ సభ్యులనే పెట్టుకుని మానస క్వాలిటీ ఎంటర్ప్రైజెస్ ద్వారా రేషన్ బియ్యంను ఇతర దేశాలకు తరలించారని ప్రతిపక్ష పార్టీగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన గత పాలకులు స్పందించలేదని తూతు మంత్రముగా కింద స్థాయిలో కొంతమంది వ్యక్తులపై కేసులు నమోదు చేసి జగన్ రెడ్డికి ద్వారంపూడి దోపిడీకి గత పాలకులు అధికారులు సహకరించారని కాబట్టి గత వైసిపి ఐదేళ్ల పాలనలో కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కుంభకోణంపై దర్యాప్తు చేపట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ బియ్యం అక్రమ రవాణాన్ని పూర్తిగా అరికట్టడం జరిగిందని గత పాలకులు చేసిన రేషన్ బియ్యం అక్రమ రవాణాపై లోతుగా దర్యాప్తు చేపట్టి దోషులను త్వరలోనే శిక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## రెవిన్యూ రెయిన్ గేజ్‌ను...
# పరిశీలించిన కొవ్వూరు ఆర్డీవో

**తాళ్లపూడి మార్చి 07 సూర్య న్యూస్ :** గోపాలపురం మండలం తహాసిల్దార్ కార్యాలయం పై ఉన్న రెవిన్యూ రెయిన్ గేజ్ ను పరిశీలించుటకు కొవ్వూరు ఆర్డీఓ కార్యాలయపు ఉప



గణాంక అధికారి పి.సోమరాజు వచ్చి పరిశీలించి వర్షపాత నమోదు రిజిస్టర్ లను పరిశీలించారు ఏ.ఎస్. ఓ జోడాల వెంకట్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వేసవికాలంలో మండలాల్లోని తహసి ల్దార్ కార్యాలయం పై ఉన్నటువంటి వర్షపాత నమోదు యంత్రాలను పరిశీలించి నమోదులో తగు జాగ్రత్తలు తీసుకోమని చెప్తూ ఉంటారు దానిలో భాగంగా ఉప గణాంక అధికారి గోపాలపురం వచ్చారని తెలియజేశారు వీరితో పాటు నల్లజర్ల ఏ.ఎస్. ఓ ఉప్పాటి చిన్ని పాల్గొన్నారు.

# సృష్టికి మూలం మహిళలు

**మహిళలు లేనిదే సృష్టి లేదు:కరస్పాండెంట్ మల్లెల శీను**

**మహానంది మార్చి 07 సూర్య న్యూస్ :** సృష్టికి మూలం మహిళలు అని,మహిళలు లేనిదే సృష్టి లేదని కరస్పాండెంట్ మల్లెల శీను పేర్కొన్నారు.శుక్రవారం మహానంది మండలం



గాజులపల్లి గ్రామంలోని శివరామకృష్ణ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో కరస్పాండెడ్ మల్లెల శీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు చీరే, సారెలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు చైతన్యవంతులైనప్పుడే సమాజం అభివద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదని,అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. మహిళలే ఈ సృష్టికి మూల కారణమని, వారి ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలతో వారి పాత్ర మహా గొప్పదని పేర్కొన్నారు. మహిళలను గౌరవించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. మహిళల అవసరాలు, కష్టాలు తెలుసుకొని వాటికి బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. ఎంతోకాలంగా, అక్క చెల్లెలు లాగా, తన వెంట ఉండి, పాఠశాల అభివృద్ధికి, తోడ్పడుతున్న, మహిళా ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం కాదు సూపర్ సిక్స్
# పథకాలు చూడండి

**: వీరి చలపతిరావు**

**కొడవలూరు మార్చి 07 సూర్య న్యూస్** మండలం లో రాజుపాలెం వి సి ఆర్ గృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించిన జిల్లా అధికార పార్టీ ప్రతినిధి వీరి



చలపతిరావుపదో తేదీ జరగబోయే ధర్నా కార్యక్రమం లో రైతు సంఘ నాయకులు నియోజకవర్గంలో ఉన్న రైతులు పాల్గొని జయప్రదం చేయాలి అన్నారు.కుటమి వచ్చి 9నెలలు గడిచిన చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానాలు నెరవేర్చలేదు.చంద్రబాబుని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబు నాయుడువ్యవసాయం పండుగ అని నిరూపించిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డికోవూరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త తయారు చేస్తే సూపర్ సిక్స్ హామీలు అవసరం లేదు వీరు చలపతిరావు అన్నారు.కోవూరు నియోజకవర్గం మాఫియా చేతులు చిక్కుకుంది అనినియోజకవర్గంలో మద్యం గంజాయి మాఫియా అడ్డగా మారింది ఇకనైనా గత ప్రభుత్వం అనకుండా మీరు చెప్పిన పథకాలన్నీ నెరవేర్చాలని ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**వేంపల్లి మార్చి 07సూర్య న్యూస్:** స్థానిక పట్టణ వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజ నేయులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళల యొక్క పాత్ర వివిధ రంగాల్లో ఏ విధంగా ఉన్నదో ఉదాహరణలతో వివరించి ఆదర్శవంతమైన జీవితాన్ని గడపమని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ప్రభుత్వ ఆసుప త్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రజిత మాట్లాడుతూ "యత్ర నార్యేషు పూజ్యతే రమంతే తత్ర దేవత " అని మన పురాణాలలో చెప్పబడి ఉన్నదని విద్యార్థులకు వివరిస్తూ మదర్ తెరిస్సా, ఝాన్సీ లక్ష్మీబాయి, కల్పనా చావ్లా, ద్రౌపతి ముర్ము లాంటి ఎందరో మహిళల యొక్క జీవిత చరిత్రలను తెలుపుతూ వారిని చూసి మనం ఎంతో నేర్చుకోవాలని నేటి యువతరం దేశం అభివృద్ధికి భాగం అవ్వాలని, ప్రస్తుత కాలంలో




మహిళలు తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి తీసుకోవలసిన ఆహార నియమాల గురించి ఉదాహరణలతో వివరిస్తూ ఆరోగ్యమైన జీవితాన్ని పొందాలని అభిలాషించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ మహిళలు సమాజానికి, కుటుంబానికి ఎనలేని సేవలు చేస్తున్నారని పేర్కొన్నారు. కంప్యూటర్ అధ్యాపకురాలు శ్రీమతి కిరణ్మయి మాట్లాడుతూ మలాలా యూసఫ్ జాయ్ ని ఆదర్శంగా తీసుకొని మహిళలు నిజజీవితంలో ఎదుర్కొం టున్న సమస్యలను మనోబలం , బుద్ధిబలం ఉపయోగించి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 కోఆర్డినేటర్ డాక్టర్ మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత మహిళలలో ఒకరైనటువంటి సుధా మూర్తి జీవిత విశేషాలను ఉదాహరణలతో వివరిస్తూ భావితరాల భవిష్యత్తుకు మహిళలు వెన్నముకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్ మూర్తి పోలీస్ వారి తరఫున పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రథమ ద్వితీయ మరియు తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నేడు బిఏ విద్యార్థులు యావత్ కళాశాల మహిళా బృందాన్ని దృశ్యాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కేశమ్మ, రేష్మ , చరిత్ర అధ్యాపకులు బాల్కొండ గంగాధర్, లైబ్రరీ మాధవరావు, మ్యాథమెటిక్స్ అధ్యాపకులు సుధాకర్, రాజారెడ్డి, అరవింద్,వినోద్, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షలకు...
# విస్తృత ఏర్పాటు

**నంద్యాల మార్చి0 7సూర్య న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఈనెల 17 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు నిర్వహించబోతున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని



జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 20,021 మంది కాగా వారిలో బాలురు 10723 మంది బాలికలు 9298 ఉన్నారన్నారు. మొత్తం విద్యార్థులు 25542 మంది పరీక్షకు హాజరవుతారు. మొత్తం 130 పరీక్ష కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 45 వరకు పరీక్ష ఉంటుందని, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు మాత్రం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం రోజు మార్చి రోజు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి కేంద్రంలో మంచినీరు, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేస్తున్నామని, వైద్య శిబిరం ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు వివరించారు.

# కాటికాపర్ల సమస్యలను పరిష్కరించండి

**మంత్రాలయం మార్చి 07 సూర్య న్యూస్** మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న కాటికాపర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. శు





క్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి సోదరులు ఎన్ రామకృష్ణారెడ్డి ని ఆ సంఘం నాయకులు జి. సురేష్ మారెప్ప లు కలసి కరపత్రం అందజేసి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్మశానాల్లో గుంతలు తీసి పూడ్చడం, కాల్చడం చేసే కాపర్లను నాలుగో తరగతి ఉద్యోగాలుగా గుర్తించాలని కోరారు. వల్లకాటి బతుకులు మార్చాలని అన్ని వృత్తులను గుర్తించి సహకారం అందిస్తున్న ప్రభుత్వం, ఎవరు చచ్చినా కూడా భుజాలను ఎత్తుకొని మోసి గుంత తీసి పూడుస్తూ, కర్రలు పేర్చి కాలుస్తున్న కాటి కాపారులు ఎందుకు గుర్తుకు రావడంలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శ్మశానాల్లో కాటికాపర్లుగా పని చేస్తున్న వారందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి నాలుగో తరగతి ఉద్యోగులుగా నియమించాలని, ఉపాధి వయసు నిండిన వారందరికీ ఎనిమిది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, మా పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించాలని, రెండు ఎకరాలు సాగుభూమి ఇవ్వాలని, గ్రామంలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, స్మశానాలు కబ్జాలకు గురికాకుండగా అక్రమ దారుల నుండి కాపాడాలని, జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి దళితపేటకు రెండు ఎకరాలు శ్మశాన స్థలం కేటాయించాలని, శశానానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి బోరు వేయించి షెడ్డు నిర్మించాలని కోరారు. కాటికాపర్ల సమస్యల పరిష్కారానికి ఈ నెల 11వ తేదీ జరగబోయే మహాధర్నాను అధిక సంఖ్యలో కాటికాపర్లందరూ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ జయరాజు,అనిల్, దేవిపుత్ర ,చెట్నిహల్లి గ్రామ కాటికాపర్లు విజయ్ ఏసు బాబు యాకోబు దేవిడ్ బద్రి, మాధవరం కాటికాపర్లను ఇస్సాకు వీరేష్ చిన్న తిక్కన్న హనుమంతు అశోక్ ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం


**సి.బెళగల్ మార్చి 07 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని అన్ని 133/11 కె.వి సబ్ స్టేషన్లలో సాధారణ మరమ్మత్తుల నిర్వహణలో భాగంగా నేడు మండలం వ్యాప్తంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది.శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఎ.ఈ సుకుమార్ తెలిపారు.కావున రైతులు, వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు,ప్రజలు సహకరించ వలసిందిగా సి.బెళగల్ మండల విద్యుత్ ఎ.ఈ సుకుమార్ తెలిపారు.బోర్లు ,బావులు కలిగిన రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా మండల ప్రజలకు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.



## కోవూరు నియోజకవర్గాన్ని...
# టిడ్కో పరిధిలో చేర్చండి

**పేదలకు పక్కా గృహాలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు/ కోవూరు మార్చి 07 సూర్య న్యూస్ :** సెమి అర్బన్ ప్రాంతమైన కోవూరు నియోజకవర్గాన్ని టిడ్కో పరిధిలో చేర్చాలన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . శుక్రవారం ఆమె శాసనసభలో ప్రభుత్వ పక్కా గృహాలకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. నియోజకవర్గ పరిధిలో 8,660 మంది పక్కా గృహాల కోసం దరఖాస్తు చేశారని కోవూరు మండలం పడుగుపాడు, విడవలూరు మండలం చౌకిచర్ల, కొడవలూరు మండలం



చంద్రశేఖర పురంతో పాటు బుచ్చి పట్టణ పరిధిలో వున్న ప్రభుత్వ భూములలో పేదలకు పక్కా గృహాలు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతుండగా జోక్యం చేసుకున్న ఉపసభాపతి రఘురామరాజు రఘురామరాజు ఈ ప్రశ్న మున్సిపల్ శాఖా పరిధిలో రాదన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం నుడా పరిధిలో వున్న విషయాన్ని దృష్టిలో వుంచుకొని టిడ్కో పరిధిలో పరిధిలో చేర్చాలని ఉపసభాపతి ద్వారా ఆమె మంత్రి నారాయణ కి విజ్ఞప్తి చేశారు.

# ఎంఎండిపి కిట్స్ డిస్ట్రిబ్యూషన్

**చింతలపూడి మార్చి 0 7 సూర్య న్యూస్** చింతలపూడి సబ్ యూనిట్ పరిధిలో ఫైలేరియా పేషెంట్స్ కి ఎం ఎం డి,కిట్స్ పంపిణీ చేయటం జరిగినది. దీనిలో భాగంగా దోమ పుట్టకూడదుదోమ కుట్టకూడదు అనే నినాదం మీద ఫైలేరియా




వచ్చిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియచేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో చింతలపూడి సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ ఎం ఎల్ ఎచ్ పి,లు సచివాలయం స్టాఫ్ ఎం పి ఎచ్,లు మరియు ఆశలు పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద ఎక్కడ..!

**వలసపాకల పంచాయతీలో నిర్లక్ష్య వైఖరి...చెత్త నుండి సంపద వచ్చే నిధులు దుర్వినియోగం**

**కాకినాడ బ్యూరో మార్చి07 సూర్య న్యూస్** చెత్త నుండి సంపద ఇది దేశవ్యాప్తంగా గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత నాణ్యత కొరకు ఏర్పాటు చేసిన వ్యవస్థ అయితే దీన్ని అమలు చేయడంలో అనేక గ్రామాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. కాకినాడ రూరల్ మండలంలో దాదాపు 18 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అయితే వీటిలో కొన్ని పంచాయితీలకు ఎన్నికలు జరగకుండా కేవలం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పాలన జరుగుతుంది. దీన్ని అదునుగా చేసుకుని ఆయా గ్రామాల్లో చేయవలసిన అనేక కార్యక్రమాలను ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మండలం వలసపాకల గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రం చూస్తే ఈ గ్రామంలో అసలు చెత్త నుండి సంపద కేంద్రం అమలు జరుగుతుందా అనే అనుమానం కలుగుతుంది. కేవలం తూతూ మంత్రంగాఅన్నట్లుగా మాత్రమే ఉంచి అక్కడ ఏమాత్రం నిర్వాహణ చేయకుండా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణ అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామంలో పలువురు ఆరోపిస్తున్నారు.




తడి చెత్త పొడి చెత్త విడివిడిగా తీసుకుని ఈ కేంద్రానికి తీసుకువచ్చి ఇక్కడ ప్లాస్టిక్ తదితర వస్తువులను విడదీసి మిగిలిన పదార్థాల నుండి కంపోస్ట్ తయారు చేయాలి అయితే చెత్త నుండి సంపద కేంద్రాలు మాత్రం కేవలం అలంకార ప్రాయంగా మాత్రమే మిగిలిపోతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెత్త నుండి సంపద కేంద్రాలకు వచ్చే




నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ప్రజలు తెలుపుతున్నారు. దీనిపై ఉన్నత అధికారులు దృష్టి సారించి ఈ కేంద్రాలను పటిష్టపరిచి పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలని వలసపాకల గ్రామస్తులు కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### భజన మందిరానికి...
# విరాళం అందజేత

**గోరంట్ల మార్చి 07 సూర్య న్యూస్** పట్టణంలో శ్రీ సత్య సాయి భజన మండలి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి బాబా భజన మందిరాన్ని నిర్మిస్తున్నారు, శ్రీ సత్య సాయి బాబా భజన మందిరానికి తన వంతు సహాయంగా గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామ పంచాయతీ బాలన్న గారి పల్లి చెందిన మాజీ అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్, శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ ట్రెజరర్ పోతుల రామకృష్ణారెడ్డి 20 వేల రూపాయల విరాళం ను అందజేశారు,శుక్రవారం పోతుల వ్యవసాయ క్షేత్రంలో శ్రీ సత్యసాయి బాబా భజన మండలి సభ్యుడు సుబ్బరాయుడుకు అందజేశారు,ఈ సందర్భంగా పోతుల రామకృష్ణారెడ్డికి శ్రీ సత్య సాయి బాబా భజన మండలి కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చలివేందల సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుడి పై మహిళా టీచర్లు ఫిర్యాదు

**వేంపల్లి మార్చి 07 సూర్య న్యూస్:** వేంపల్లి లోని బాలికల హైస్కూల్ లో మహిళా టీచర్ల పై దాడి చేసిన పీజీటీ (పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్) ఉపాధ్యాయుడు గురునాథ్ రెడ్డి, వేంపల్లి పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయతీ, సునీతా పై అసభ్య పదజాలంతో అంజలి అనే ఉపాధ్యాయురాలను కాల్తో తన్నిన గురునాథ్ రెడ్డి పై వేంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన సునీత, అంజలి, భవాని, వీరి ముగ్గురు పై తరచూ గుర్నాథ్ రెడ్డి గొడవపడే వారిని ఆరోపించిన మహిళా ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.




### మాదిగల డప్పుల ప్రదర్శనను
# జయప్రదం చేయండి

**మణుగూరు మార్చి 07 సూర్య న్యూస్:** మాదిగల డప్పుల ప్రదర్శనను జయప్రదం చేయాలని పినపాక నియోజకవర్గ ఇంచార్జి బోయిళ్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు మోదుగు వెంకటేశ్వరరావు మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయిళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 9న ఆదివారం ఉదయం 10 గంటలకు పినపాక నియోజకవర్గ కేంద్రం మణుగూరులో మాదిగల డప్పుల ప్రదర్శనను జయప్రదం చేయాలని ఆయన కోరారు. మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారంగా జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ రిపోర్ట్ లో అవకతవకలను సరిచేయాలని, షెడ్యూల్ కులాల వర్గీకరణ మూడు గ్రూపులుగా కాకుండా ఏ బి సి డి నాలుగు గ్రూపులుగా విభజించి, ఇద్దరు మాదిగ ఎమ్మెల్యేలకు క్యాబినెట్లో మంత్రి పదవులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మణుగూరు మండల ఇన్చార్జి కొమ్ము హుస్సేన్ మాదిగ, బోయిల్ల నరసింహారావు మాదిగ, పొడుతూరి కళ్యాణ్ మాదిగ, చిట్యాల రజిత మాదిగ, ఉసికల కొండయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ విశ్వనాధంకు ఘన నివాళులు

**జగ్గయ్యపేట మార్చి07 సూర్య న్యూస్ :** పట్టణంలోని బస్ స్టాండ్ సెంటర్ లో సర్దార్ సామినేని విశ్వనాధం 8వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సామినేని విశ్వనాధం అభిమానులు వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితమే జగ్గయ్యపేట కు త్రాగు నీరు,విద్యుత్ ను అందించి 23 సంవత్సరాల గ్రామ పంచాయితీ సర్పంచ్ గా జగ్గయ్యపేట పట్టణాన్ని సర్దార్ విశ్వనాధం అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, శ్రీ కృష్ణదేవరాయ సమితి మాజీ అధ్యక్షులు గోగిశెట్టి మహేశ్వరరావు, కౌన్సిలర్ కాశీ వెంకట కిషోర్, న్యాయవాదులు ఈశ్వరప్రగడ జగన్నాధరావు, గుంటక లక్ష్మీ నారాయణ, కఠారి లక్ష్మణ ఆర్య (హరిబాబు) దామెర్ల అంజని ప్రసాద్, బిసి నాయకులు ఆవాల భవానీ ప్రసాద్, పోలంపల్లి బాలకోటి, ఎల్ఐసి కామిశెట్టి అమరనాథ్, మాజీ కౌన్సిలర్లు శేషం ప్రసాద్, మారిశెట్టి కోటేశ్వరరావు, ఈమని కృష్ణ కిషోర్, బజారు సాయి కుమార్, వంకెన వరహాల స్వామి (వరాలు) సుంకర వేంకటేశ్వర రావు మీసాల బాబ్జీ, నాగేంద్ర, మొవ్వా రాము,గుంజ చిన రోశయ్య, పోలిశెట్టి శబరి తదితరులు పాల్గొన్నారు.



### మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకున్న
# జిల్లా కలెక్టర్ -డీకే బాలాజీ

**కృష్ణా/బ్యూరో మోపిదేవి మార్చి 07సూర్య న్యూస్:** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవస్థానాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు జిల్లా కలెక్టర్కు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ స్వామివారి నాగ పుట్టలో పాలు పోసి, నాగపుట్ట పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో కలెక్టర్ను ఘనంగా సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికారు. అనంతరం కలెక్టర్ ఆలయంలో భోజనం చేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, బందరు ఆర్డిఓ కే స్వాతి తదితరులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.



# మహిళలపై హింసను వ్యతిరేకించాలి

### ప్రగతి శీల మహిళ సంఘం డిమాండ్

**మణుగూరు మార్చి 07 సూర్య న్యూస్:** మహిళల గౌరవానికి భంగం కలిగించే అందాల పోటీలను వ్యతిరేకించాలని ప్రగతి శీల మహిళ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రగతి శీల మహిళ సంఘం ఆధ్వర్యంలో పూల మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిటి రామారావు కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైద్రాబాద్ వేదికగా జరిగే ప్రపంచ 72వ అందాల పోటీలను అడ్డుకుందామని, మహిళల అవయవాలపై వ్యాపారం చేస్తున్న కార్పోరేట్ విష సంస్కృతికివ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. స్త్రీ, పురుష సంబంధాలు మార్కెట్ సరుకు కాకూడదని, సమానత్వంతో గౌరవప్రథంగా వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కగార్ పేరుతో ఆదివాసీ మహిళలపై జరుగుతున్న "ఊచకోత"లను నిలిపివేయాలన్నారు. ఉపా కేసులను రద్దుచేసి, రాజ్యాంగబద్ద, ప్రజాస్వామిక హక్కులను కాపాడాలన్నారు. అర్హులైన మహిళలందరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. మూల ఆదివాసీ గూడాలకు మంచినీరు, విద్యుత్, రోడ్లతో పాటు ఇతరమౌలిక వసతులను కల్పించాలన్నారు. స్త్రీనిధితో పాటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల అధిక దోపిడీని అరికట్టాలన్నారు. చట్టాన్ని అతిక్రమించిన వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలన్నారు. చింతాలక్ష్మి నగర్ గ్రామ ప్రజలకు రక్షణకల్పిస్తూ, మంచి నీరు, విద్యుత్పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. కాంట్రాక్టు మహిళా కార్మికులకు పని భద్రతను కల్పించాలన్నారు. పెనాల్టీ పేరుతో వేతనంలో కోతలను నిలిపివేయాలన్నారు. పనిస్థలంలో మరుగుదొడ్లతో పాటు, ఇతర సౌకర్యాలను కల్పించాలన్నారు. యం.యం.సి. లబ్ధిదారులకు వయోపరిమితి 61 ఏండ్లకు పెంచాలన్నారు. వేసవిలో మంచినీటి ఎద్దడిని పరిష్కరించాలని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలల్లో వైద్య సౌకర్యాలు మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) భద్రాచలం డివిజన్ కార్యవర్గం సోడె అచ్చమ్మ, సల్లోజు విజయలక్ష్మి, కొడిమె రాధ, డివిజన్ అధ్యక్షురాలు వై. జానకి, రాష్ట్ర కోశాధికారి పెదగోని ఆదిలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు సున్నం భూలక్ష్మి డివిజన్ ప్రధాన కార్యదర్శి జక్కుల రాంబాబు, సీపీఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ మణుగూరు డివిజన్ కార్యదర్శి యస్.డి. నాసర్ పాష తదితరులు పాల్గొన్నారు.




### గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా
# చూసుకుంటాం

**: ఎంపీడీవో అల్లా బకాష్**

**చిప్పగిరి మార్చి 07 సూర్య న్యూస్** మండలంలోని అన్ని గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చూసుకుంటామని ఎంపీడీవో అల్లా బకాష్ తెలిపారు. శుక్రవారం ఆయన మండల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రమైన చిప్పగిరి లో ఉన్న ఎస్సీ కాలనీ నందు నీటి సరఫరా సరిగా లేదంటూ కాలనీవాసులు వినతిపత్రాన్ని అందజేశారని, ఆ సమస్యపై గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు, పంచాయతీ కార్యదర్శి ప్రమీల తొ మాట్లాడి కాలనీవాసులకు ప్రత్యేక వాలు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించామన్నారు. అదేవిధంగా నెమకల్ గ్రామ పంచాయతీ మజార గ్రామమైన సంఘాల లో ఉన్నటువంటి మినరల్ వాటర్ ప్లాంట్ కు విద్యుత్ అధికారులు కరెంట్ బిల్లు కట్టలేదన, పంచాయతీ అధికారులకు తెలుపకుండా విద్యుత్ సరఫరా ఆపివేశారు. దీంతో సంఘాల గ్రామంలో త్రాగు నీటి సమస్య ఏర్పడడంతో, వెంటనే స్పందించి గ్రామ ప్రజలకు నీటి సమస్య లేకుండా విద్యుత్ బకాయిలను చెల్లించి తాగునీటి సరఫరా పునరుద్ధరించిన ఈఓఆర్డి బాలన్నను అభినందించారు.సచివాలయాలు ఉద్యోగులందరూ ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల సర్వేలను 100% పూర్తి చేయాలని తెలిపారు.అదేవిధంగా మండలంలోని గ్రామ సచివాలయ ఉద్యోగులు అందరూ కూడా సమయపాలన పాటించి, ఉదయం 10:30 లోపు ఆన్లైన్లో హాజరు కచ్చితంగా వేయాలని తెలిపారు. సరైన సమయంలో ఆన్లైన్లో హాజరు వేయకపోతే అటువంటి సచివాలయ ఉద్యోగులకు మెమోలు జారీ చేసి, వారి జీతాలలో కోతలు విధిస్తామని హెచ్చరించారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవము

**హిందూపురం మార్చి 07సూర్య న్యూస్:** స్థానిక పురం రూరల్ మండలం పూలకుంట గ్రామం లొని ఐసీడీఎస్ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మరియు మునిసిపల్ కమిషనర్ శ్రీ సంఘం శ్రీనివాసులు లు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని సృష్టికి మూలం అని వారు ఇంకా మహోన్నతంగా రాణించాలని ఆకాక్షించారు అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు పంపిణీ చేసి, మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్ర్యమంలో ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ భేవనహళ్లి ఆనంద్, రాష్ట్ర కురుభ కార్పొరేషన్ పరిమళ, మనబడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటలక్ష్మీ,మరియు ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఎందులోనూ తీసిపోకూడదు

### ఎంపీడీఓ రామాంజనేయులు రెడ్డి

**పులివెందుల మార్చి 07సూర్య న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా ఏడవ రోజు ఐసీడీస్ ఆధ్వర్యంలో స్థానిక అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్)లో దానంలో ఐసీడీస్ సిబ్బంది మరియు విద్యార్థిని ల చే నిర్వహించిన 2k రన్ ను పులివెందుల ఎంపీడీఓ రామాంజ నేయులు రెడ్డి, ఐసీడీస్ సీడీపీఓ శ్రీలత, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ఇంట, బయట ఎందు లోనూ తీసిపోకుండా అన్నింటిలోనూ ముందంజ లో ఉండాలని,ఆర్థికంగాను, మానసికంగాను, శారీరకంగాను దృడం గా ఉంటూ దేశ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ఐసీడీస్ సూపర్ వైజర్ లు మాబున్ని, సరితా దేవి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



### చేంజ్ ఫర్ సొసైటీ స్వచ్ఛందా సంస్థ మహిళలకు
# మహిళా ధాత్రి పురస్కారం

### మహిళా దినోత్సవం సందర్భంగా అరుదైన గుర్తింపు పురస్కారం

**రాయదుర్గం మార్చి 07 సూర్య న్యూస్** చేంజ్ ఫర్ సొసైటీ టీం లో అనేక సేవలు అందిస్తూ, సమాజసేవలో తమదైనా ముద్ర వేసుకొని అందరికి అందుబాటులో ఉంటూ విలువైన ఎన్నో సేవలు సమాజానికి అందిస్తున్న మహిళలకు.. కడపజిల్లా పోరు మామిళ్ల ఓబుళపురం లో గల స్వామి వివేకానంద సేవాశ్రమం వాళ్ళు రాష్ట్రం లో గొప్ప కార్యక్రమాలు చేసిన స్వచ్ఛంద సంస్థలను గుర్తించి మహిళలకు పురస్కారలు అందించారు.. అందులో భాగంగానే ఈ రోజున కడప జిల్లా వివేకానంద సేవాశ్రమ ప్రతినిధులు అతిధుల అమృత హస్తల మీదుగా సత్కారంతో ఈ గౌరవాపురస్కారం రాయదుర్గం చేంజ్ ఫర్ సొసైటీ టీం భారతి, రోజా అందుకున్నారు.ఈ సందర్భంగా చేంజ్ ఫర్ సొసైటీ టీం రోజాభారతి మాట్లాడుతూ సమాజ అవగాహనలో తమవంతు పాత్ర పోషిస్తూ.మహిళలు వంటగదికే పరిమితం కాకూడదు , సామాజిక , సేవా దృక్పథంతో , సమాజంపై సంపూర్ణ అవగాహనతో , పరిస్థితుల దృష్ట్యా వచ్చే సమస్యలను, సవాళ్ళను ధీటుగా ఎదుర్కోవాలనే ఆలోచనకు పూర్తిగా మద్దతునిస్తూ, స్ఫూర్తిగా నిలుస్తూ,అనేక సంస్థలలో సేవలు మరియు పలు కార్యక్రమాలు నడిపించడంలో ధైర్యంగా నిలిచి ఈ సమాజానికి సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆదర్శ మహిళల మధ్య మేము కూడా ఉండటం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ విలువైన పురస్కారం మా సంస్థలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి అంకితం అని తెలిపారు అలాగే జీవితంలో ప్రతి పాత్రను పోషిస్తున్న మహిళామణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పెద్దలు రామకృష్ణ రెడ్డి, కస్తూరిబా పాఠశాల విద్యర్థులు, ఉపాధ్యాయలు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మహిళా స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.




# ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 15 న ధర్నా

### సీపీఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్

**జగ్గయ్యపేట మార్చి07 సూర్యన్యూస్ :** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇవ్వాలని మంత్రి వర్గ సమావేశంలో చేసిన తీర్మానాన్ని వెంటనే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ సమితి సమావేశం శుక్రవారం కోదాడ రోడ్డు లోని డిపో సెంటర్ లో ఉన్న సీపీఐ పార్టీ కార్యాలయం "పిల్లలమర్రి భవన్" లో జరిగింది. నియోజకవర్గ సహాయ కార్యదర్శి కె బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. గత మంత్రి వర్గ సమావేశంలో నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం తీర్మానాలు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు వాటిని అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లుతో పాటు ఇళ్ళు నిర్మించుకు నేందుకు 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.వీటిని వెంటనే అమలు చేయకపోతే రాష్ట్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. దీనిలో భాగంగా ఈనెల 15వ తేదీన జగ్గయ్యపేట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అర్జీ దారులతో ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.జగ్గయ్యపేట నియోజకవర్గం ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉన్నప్పటి నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా సిపిఐ తరపున పోటీ చేసి గెలుపొందిన అమరజీవి కామ్రేడ్.పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కాంస్య విగ్రహాన్ని డిపో సెంటర్ లోని పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేశారు.దీర్ఘకాలంగా సీపీఐ పట్టణ కార్యదర్శిగా పనిచేసిన దివంగత కామ్రేడ్. మహమ్మద్ మన్సూర్ జ్ఞాపకార్థం స్థూపాన్ని నిర్మించేందుకు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శులు మాశెట్టి రమేష్ బాబు, మహమ్మద్ అసదుల్లా,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కరిసే మధు,సీనియర్ సభ్యులు భోగ్యం నాగులు, వత్సవాయి మండల కార్యదర్శి షేక్ జానీ సభ్యులు మెటికల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఇకపై జరిగే ప్రతి ఎన్నికలో

# టిడిపి జెండా ఎగరాల్సిందే

**ఎన్నిక ఏదైనా గెలుపు కూటమిదే కావాలి : గుమ్మనూరు నారాయణస్వామి**

**గుంతకల్లు మార్చి 07 సూర్య న్యూస్ :** టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచనలతో గుంతకల్లు






పట్టణ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో కుటుంబ సాధికారిక సారధుల నియామక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో పట్టణాలలో కౌన్సిలర్లు, గ్రామాలలో సర్పంచ్ ఎలక్షన్లు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎలక్షన్లు ఎన్నికలు ఏవైనా టిడిపి జెండా ఖచ్చితంగా ఎగరాల్సిందే. కేవలం 40 రోజులలో గుంతకల్లు ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం ని గెలిపించుకున్నాం. అదేవిధంగా జరగబోయే ఎన్నికలలో ప్రతి అభ్యర్థి 500 ఓట్ల పైన మెజారిటీ తో గెలుపొందే విధంగా కింద స్థాయిలో తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి ప్రతి 30 ఓట్లకు ఒక కుటుంబ సాధికార సారధిని నియమించుకోవాలి. శుభోదయం కార్యక్రమం ద్వారా వార్డులో అనేక సమస్యలు మన దృష్టికి వచ్చాయి వాటన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నాం. కేవలం 9 నెలల్లోనే సూపర్ సిక్స్ లోని మూడు పథకాలను ఇప్పటికే అమలు చేశాం. మే నెలలో అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం పథకాలను అమలు చేయబోతున్నాం. గతంలో గుంతకల్లు మునిసిపాలిటీలో కేవలం 7 వార్డులు మాత్రమే కౌన్సిలర్లు గెలిచారు. ఈసారి 37 వార్డులను కైవసం చేసుకుని ఎమ్మెల్యే కి కానుకగా ఇచ్చే దిశగా పనిచేయాలి. వార్డు కౌన్సిలర్లు, ఇన్చార్జిలు, గ్రామ నాయకులు ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకువెళ్లడానికి ఈ కుటుంబ సాధికార సారథులు ముఖ్య పాత్ర పోషించాలి. కుటుంబ సాధికార సారధులను నియమించే కార్యక్రమాన్ని గ్రామ పట్టణ నాయకులు బాధ్యతగా తీసుకుని త్వరగా పనులు పూర్తి చేయాలని కోరుతున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్,టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి,రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కేసీ హరి, తలారి మస్తానప్ప, యాదవ్ కార్పోరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,అంజి గుమ్మనూరు వెంకటేష్, మాజీసింగల్ విండో మల్లికార్జున, జడ్పిటిసి కదిరప్ప కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు పరిశీలన

**శింగనమల మార్చి 07సూర్య న్యూస్** మండల పరిధిలోని పెరవలి గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ద్వామా పీడీ సలీమ్ బాషా శుక్రవారం ఆకస్మికంగా



పరిశీలించారు. ఇందులో భాగంగా కూలీలు చేస్తున్న ఫారం పాండ్ పనులను పరిశీలించి కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఉదయాన్నే పనులకు వచ్చి నిర్ధేశించిన పనిని పూర్తి చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఫారం పాండ్ల పనులే చేయాలన్నారు. ఎందుకంటే ఇప్పుడు ఫారం పాండ్ల పనులు చేయడం వల్ల వర్షాలు కురిసినప్పుడు నీరు నిల్వ ఉండటంతో పాటు భూమీలోకి నీరు ఇంకే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా అక్కడే ఉన్న రైతుకు ఫారం పాండ్ వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ శ్రీదేవి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా వేదికలో ప్రజలు ఇచ్చిన ప్రతి సమస్య

# వినతులను పరిష్కరిస్తాం..

**ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి**

**డోన్ మార్చి 0 7 సూర్య న్యూస్** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించిన ప్రజా





వేదిక కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సీఎస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ మంతెన రామరాజు లు పాల్గొని ప్రజల యొక్క వినతులను స్వీకరించారు. వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజావేదికలో ప్రజలు ఇచ్చిన ప్రతి సమస్యల వినతులను పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చేస్తామని ప్రజలు ఇచ్చిన వినతులకు సంబంధించిన ఆధికారులతో మాట్లాడి ఆ సమస్యలు సత్వరమే పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు.

## ప్రతిభా వంతులైన మహిళలకు సన్మానం

**జగ్గయ్యపేట మార్చి07 సూర్య న్యూస్** మండలంలోని చిల్లకల్లు ఐసిడిఎస్ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీ భార్గవి,ఏసీడీపీఓ నాగమణి మాట్లాడుతూ మహిళలు ప్రతిరంగంలోరాణించగల్గుతున్నారని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈత పోటీలలో ఛాంపియన్ గా నేపాల్, ఢిల్లీ, హైదరాబాద్ ,గోవా, బెంగళూరులలో నేషనల్ ఛాంపియన్ ట్రోఫీ గ్రహీత పి రమాదేవి ,చార్టెడ్ అకౌంట్ పరీక్షలో స్థాయిలో 45 వ ర్యాంకు సాధించి విద్యలో విద్యా కుసుమం కూచి నాగినిలను సన్మానించండం చాలా ఆనందంగా ఉందన్నారు..అనంతరం అంగన్వాడీ కార్యకర్తలతో ర్యాలీ మానవహారం,2కె మారథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ ఉషారాణి ,జ్వాల రజని,భాగ్య లక్ష్మి,బీబీ జాన్,శారదా,అంగన్వాడి కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్తనాధలకు పాలక ,ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులే ప్రధాన కారణం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు**

**ప్రొద్దుటూరు మార్చి 08 సూర్య న్యూస్:** రతనాల రాయలసీమ రాళ్ల సీమగా మారటానికి, కరువు కాటకాల్లో విలయతాండం చేస్తున్న విద్యార్థులు, యువకులు, కార్మికులు, రైతుల ఆర్తనాధలకు పాలక ,ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులే ప్రధాన కారణం అంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు కోస్తాకు కృష్ణ నీళ్లు రాయలసీమకు కన్నీళ్లా... ఇది కేవలం ప్రజాప్రతినిధుల రాజకీయ స్వలాభం కోసం చేస్తున్న కుట్రలో భాగమేనని, సీమ ప్రాంత వాసులకు విద్యా, వైద్యం, ఉపాధి కార్మిక ,రైతాంగ , కర్షక, నిరుద్యోగ యువతకు ఏమాత్రం న్యాయం చేయలేదని ,ఈ రాయలసీమ సమగ్ర అభివృద్ధి కోసం పలు కీలక అంశాలపై ఉమ్మడి కడప జిల్లా చర్చావేదికను ఈ నెల 9వ తేదీన ప్రొద్దుటూరు పట్టణంలో నిర్వహించబోతా ఉన్నామని అందుకు సంబంధించిన కరపత్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు మాట్లాడుతూ రాయలసీమ ఉమ్మడి నాలుగు జిల్లాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంలో ఈ పాలకపక్ష ప్రజాప్రతినిధులు తో పాటు ప్రతిపక్ష ప్రతినిధులు కూడా ఏం చేశారో ఎంత శాతం చేశారో సమాధానం చెప్పడంతో పాటు శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నేపథ్యంలో ఇచ్చిన హామీలు ఏమాత్రం




నెరవేర్చక పోగా, కరువు సీమ గా ఉన్న రాయలసీమ ప్రాంత ప్రజలకు ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని రంగాలలో సమన్యాయం చేస్తామంటూ కల్లి బొల్లి మాటలతో సభా వేదికలను విజయవంతం చేసుకున్న నాయకులు ఇప్పుడు మాకు ఏమాత్రం సంబంధం లేదంటూ తమ రాజకీయ ఉనికి తో పాటు ఆదాయాన్ని కాపాడుకునే పనిలో నిమగ్నం కావడం ఎంతవరకు న్యాయమన్నారు. రాయలసీమ ఉమ్మడి నాలుగు జిల్లాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ, ప్రజలందరినీ ఓటు బ్యాంకు నిమిత్తం ప్రత్యేక కార్పొరేషన్ అంటూ మాయమాటలతో బురిడీ కొట్టించడమే కాకుండా ఆయా రిజర్వేషన్ల వారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ఏ మాత్రం సమన్యాయం చేయడం. ఉద్యోగ ఉపాధి అవకాశాలు సరిగ్గా లేక స్వయం ఉపాధి మీద ఆధారపడుతూ వ్యవసాయమే ప్రధాన జీవనాధారం గా ఉన్న యువ రైతులతో పాటు రైతు కూలీల పంటలకు నీళ్లు సరిగా అందక వచ్చిన పంటలకు గిట్టుబాటు ధర సరిలేఖ ఆర్థిక స్థితిగతులు పూర్తిగా చిన్నాభిన్నమై అప్పుల కుప్పల్లో కూరుకుపోయి ఆత్మహత్యలే శరణ్యమంటున్నా వారి లెక్కచారాలను ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా వందలాది మంది రైతులు సీమ సమగ్ర అభివృద్ధికై పలు కీలక అంశాలపై చర్చించడానికి ఈ చర్చా వేదికలో సిద్ధం కాబోతున్నారన్నారు. తక్షణమే ప్రజాప్రతినిధులు రాయలసీమకు ప్రత్యేక నిధులు కేటాయించడంతోపాటు సీమ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై ఒక నిర్దిష్టమైన నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు తో పాటు, రైతు నాయకులు ఏవి రమణ, వీరనారాయణరెడ్డి ,రైతు, కూలీలు ఎర్ర వెంకటేష్, నాగి శెట్టి ప్రసాద్, మాధవరెడ్డి, భీమ రాజు లు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**వడ్డి సుధాకర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు**

**పలువురికి మహిళా రత్న పురస్కారాలు ప్రధానం**

**చిలమత్తూరు(రూరల్ )మార్చి 07సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు వడ్డి సుధాకర్ అధ్యక్షతన మండల





కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వడ్డి సుధాకర్ మాట్లాడుతూ సమాజ మనుగడకు మహిళ ముఖ్యపాత్ర పోషిస్తుందని కొనియాడారు. ఈ ఓ ఆర్ డి ప్రభుదా మాట్లాడుతూ మహిళలే సృష్టికి మూలమని చెప్పారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళామణులకు ఆత్మీయ సత్కారం చేసి, పలువురికి మహిళారత్న పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా డాక్టర్ రామకృష్ణ, ఈ ఓ ఆర్ డి ప్రభుదా, ఏపిఎం సువర్ణ, ఉపాధ్యాయులు అలీముల్లా,లేపాక్షి ఫౌండేషన్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ వివిధ రంగాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పలువురు మహిళలు లేపాక్షి ఫౌండేషన్ వారికి అభినందనలు తెలియజేశారు.

## ఈ - పంట నమోదు పై తనిఖీ నిర్వహించిన జాయింట్ కలెక్టర్

**గోరంట్ల మార్చి 07 సూర్య న్యూస్** మండల పరిధిలోగల తిప్పరాజు పల్లి గ్రామంలో శుక్రవారం రబి 2024-2025 ఈ - పంట నమోదు పై తనిఖీ నిర్వహించారు. తిప్పరాజు



పల్లి కి చెందిన రైతు నరసింహారెడ్డి వేసిన వరి పంట ఈ క్రాప్ బుకింగ్ విధానం మరియు పంట దిగుబడి పై రైతును అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్, గోరంట్ల తహశీల్దార్ మారుతి, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, మరియు ఆర్ఎస్కేలు, వీఆర్వోలు, సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిదాలు.. లోపాలు లేకుండా రీ సర్వే

# నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

**కృష్ణా /బ్యూరో మోపిదేవి మార్చి 07సూర్య న్యూస్:** ఎటువంటి తప్పిదాలు, లోపాలకు తావు లేకుండా రీ సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





అధికారులను ఆదేశించారు. మోపిదేవి మండలంలోని కోసూరువారిపాలెం శివారు ఉత్తర చిరువోలు లంక గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో స్వాతితో కలిసి కలెక్టర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న రీ సర్వే ను స్వయంగా పరిశీలించారు. తొలుత గ్రామసచివాలయంలో స్థానిక అధికారులతో రీ సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే ప్రక్రియలోని భూమి నిజనిర్ధారణ (గ్రౌండ్ ట్రూతింగ్) పనులు ఏ మేరకు జరుగు తున్నాయో తనిఖీ చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి భూముల రీ సర్వే విషయమై వారికి గల అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితమైన రికార్డులు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కొంతమంది అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్ కు తమ విన్నపాలను విన్నవించుకున్నారు. కోసూరువారిపాలెం గ్రామ పంచాయతీని ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని కోసూరు నాగమల్లేశ్వరరావు కలెక్టర్ ను కోరారు. గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ భవనానికి మరమ్మత్తులు చేయాలని పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కోసూరు రామాంజనేయులు కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా మోపిదేవిలో రైతు బజార్ ను రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అదే గ్రామానికి చెందిన నాగరాజు అనే రైతు రీ సర్వేలో స్థానిక అధికారుల వలన తనకు అన్యాయం జరిగిందంటూ కలెక్టర్ కు మొరపెట్టుకున్నారు. దీనితో కలెక్టర్ స్వయంగా ఉత్తర చిరువోలు లంక గ్రామ రెవెన్యూ పరిధిలోని నాగరాజు పొలం వద్దకు వెళ్లి రీ సర్వే చేయించారు. భూ రికార్డుల సర్వే ఏడి ఎం జోషిలా, తహసిల్దార్ మేడపాటి శ్రీవిద్య, డిటి తిమ్మన వాణి, ఆర్.ఐ మోపిదేవి శ్రీనివాసరావు, సర్వేయర్లు రామకృష్ణ, హంపి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## 116వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో...

# సమానత్వంతోనే సమాజాభివృద్ధి

**మహిళా హక్కుల కై పోరాడుదాం**

**ప్రొద్దుటూరు మార్చి 07 సూర్య న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం సిఐటియు ఆఫీసులో కేకు కట్ చేసి మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ జెవివి జిల్లా అధ్యక్షులు సురేష్ వారు మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయకమైన రోజు మార్చి -8 అని అన్నారు. సమానత్వంతోనే సమాజా భివృద్ధి సాధ్యమవుతుందని మహిళలు అవకాశాలు ఇస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నారు. వ్యవసాయం నుండి అంతరిక్షం వరకు సకల రంగాల్లోనూ స్త్రీలు సమున్నత స్థానాల్లో విశిష్ట కృషి చేస్తున్నారు. ఉత్పత్తి రంగాల్లో భాగస్వామ్యంతో పాటు సరైన అవకాశాలు ఇస్తేనే మహిళలు అభివృద్ధిని సాధిస్తారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. నేటికీ చట్టసభల్లో మహిళలకు సమచిత స్థానం పాలకులు ఇవ్వడం లేదు. మను స్మృతిని తలకెత్తుకుంటున్న మత శక్తుల రాజ్యంలో మహిళ సమానత్వ పురోగతి అగమ్యగోచరం గానే వుంది. స్త్రీని సరుకు గా చూసే కార్పొరేట్ శక్తుల పెత్తనం మరోవైపు విజృంభిస్తుంది. మహిళల మీద రోజు రోజుకు హింస, వేధింపులు




పెరుగుతున్నాయి. మహిళలు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు మరియు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. మహిళలకు పని ప్రదేశాలలో భద్రత లేకపోవడం, వివక్షతకు గురవడం నిత్యకృత్యం అయిపోయాయి. మారిన ఆర్థిక పరిస్థితుల్లో మహిళలు పనిచేయకపోతే కుటుంబం గడవలేని పరిస్థితి ఏర్పడింది. సమాజంలో పెరిగి పోయిన మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి, డ్రగ్స్ వాటి వల్ల మహిళల మీద రోజు రోజుకి హింస పెరుగుతుందన్నారు. మద్యాన్ని అరికట్టాల్సిన ప్రభుత్వాలు దాన్ని ఆదాయ వనరుగా చూడటం, అదనంగా మద్యం షాపులకు లైసెన్సులు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. పరిశ్రమలలో, వివిధ ప్రభుత్వ సంస్థలలో మహిళల చేత పనిచేయించుకుంటూ వారికి కనీస వేతనాలు అమలు చేయకుండా గౌరవ వేతనం పేరుతో శ్రమ దోపిడీ చేస్తున్నారు. వీరికి కనీస వేతనాలు ఉద్యోగ భద్రత అమలు చేయాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా వీరి జీతభత్యాలు పెంచాలి. మహిళలను వ్యాపార వస్తువుగా చిత్రీకరించే సినిమాలను, వ్యాపార ప్రకటనలను నిషేధించాలి. మహిళా హక్కులే మానవ హక్కుల కింద చూడాలి. మహిళలను ఓటు బ్యాంక్ గా చూడకుండా వారినీ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో సమాన అవకాశాలు ఇచ్చి అభివృద్ధి చేయాలన్నారు. స్కీం వర్కర్స్ అయిన అంగన్వాడీ, ఆశా, ఆర్పి, హాస్పిటల్, షాప్స్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీసవేతనం 26,000రూ చెల్లించాలని, ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు p బాలసుబ్బయ్య p రాఘవ మహిళా సంఘం (ఐద్వా) ప్రొద్దుటూరు కార్యదర్శి వెంకటసుబ్బమ్మ అధ్యక్షులు కె.సర్వేశ్వరియు,యు రాములమ్మ వి.నాగలక్ష్మి,ఎం.లక్ష్మీదేవి జయమ్మపుష్పలత కళావతి దుర్గ ఆటో యూనియన్ కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో
# మహిళలకు ఆటల పోటీలు

**: రాయలసీమ శకుంతల**

**కర్నూలు మార్చి 07సూర్య న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాల సందర్భంగా కర్నూల్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న అన్న రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. కరాయల సీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు మాట్లాడుతూ రాయల సీమ శకుంతల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోనూ ముందుండాలని, మహిళలకు మానసిక వికాసం కూడా చాలా అవసరం అన్నారు. చాలామంది మహిళలు ఇంటి నుంచి బయటకి రావడానికి కూడా భయపడు తుంటారు. అలాంటి భయాలు పోవాలంటే పాటలతో సందడి చేయాలన్నారు. ఈరోజు రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో మహిళలకు కబాడీ మ్యూజికల్ చైర్స్, సాంగ్స్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన వారికి రేపు మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళాల పాలొగొన్నారు.





# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు**

**గుంతకల్లు మార్చి 07 సూర్య న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ కన్యక పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ. లక్ష్మయ్య అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ ఈనాడు మహిళలు అన్ని రంగాలలో చక్కగా రానిస్తు న్నారని, తమ రంగాల్లో చెరగని ముద్ర వేసి అత్యున్నత శిఖరాల నదిరోహించిన ఎందరో మహిళా మూర్తులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు బాగా కృషిచేసి అత్యున్నత ఫలితాలను సాధించాలని, జీవితంలో చక్కగా రాణించాలని తెలియజేశారు. గుంతకల్లు పట్టణంలోని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ హిమబిందు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థినీలు సెల్ ఫోన్లు వినియోగించడంలోనూ,తమ కోర్సులను పూర్తిచేసే క్రమంలోనూ, సహచర విద్యార్థులతో కళాశాలకు హాజరయ్యేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ తమ లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలియజేశారు. మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ మద్దికేర ప్రిన్సిపల్ మరియు కళాశాల పూర్వ విద్యార్థిని సబితా అలాగే కే.జీ.బీ.వీ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ మహబూబా బేగం, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం వివిధ పోటీలలో రాణించిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు వివిధ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల డబ్ల్యూ.ఈ.సి కోఆర్డినేటర్ బి.వాణిశ్రీ మరియు మహిళా అధ్యాపక బృందం డా.ఎస్.పావని, ఎం.అరుణ జ్యోతి, వై.వనజమ్మ, ఎం.వనజ మరియు ఎస్.దేవి చైతన్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.





## నేడు ఆలూరు తెదేపా కార్యాలయంలో గ్రీవెన్స్



**ఆలూరు మార్చి 07 సూర్య న్యూస్ :** ఆలూరు టీడిపి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం ఆలూరు టీడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్ నేడు ఉదయం 10 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ లో భాగంగా వీరభద్ర గౌడ్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి విన్నతులు స్వీకరిస్తారు.ప్రతి శనివారం ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

### మహిళా ఉద్యోగులను లైంగిక వేధింపులకు
# గురి చేస్తే చర్యలు తప్పవు

**కలెక్టరేట్ లో షి బాక్స్ ఏర్పాటు..వేధింపులకు గురి చేస్తే ఫిర్యాదు చేయాలి:జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 07 సూర్య న్యూస్** పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగులను లైంగిక వేధింపులకు గురి చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఏపీజేఏసీ అమరావతి, కర్నూలు జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన షి బాక్స్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న మహిళా ఉద్యోగులు బహిరంగంగా చెప్పలేని సమక్షంలో షీ బాక్స్ లో ద్వారా ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ సూచించారు.. వేధింపులకు గురిచేసే వారిపై చర్యలు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రహ్మణ్యం, APJAC అమరావతి జిల్లా అధ్యక్షులు .కె.వై.కృష్ణ మరియు మహిళా విభాగం చైర్పర్సన్ సహెరా బాను, శివ పార్వతి, %గ్రూ-గూ% ఉపాధ్యక్షులు %ఉ గూలూజ% అమరావతి సహఅధ్యక్షులు, పద్మావతి, %+ూ గూలూజ% అమరావతి మహిళా విభాగం, మహిళలు ప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



# ప్రొహిబిషన్ ఆధ్వర్యంలో నవోదయం 2.0 అవగాహనా సదస్సు


**చింతలపూడి మార్చి 07 సూర్య న్యూస్** చింతలపూడి ప్రొహిబిషన్ %ఉ% ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల చింతలపూడి మండలం , నామవరం గ్రామములో నాటు సారాయి వల్ల జరిగే అనర్థాలు గురించి గ్రామ సర్పంచి మరియు ఎంపీటీసీ ల సమక్షంలో విశ్లేషం గా గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి , నాటు సారాయి తయారీ , కలిగి ఉండుట , విక్రయించుట, రవాణా చేయుట, డ్రగ్స్, గంజా మొదలగునవి అన్నియు, నేరములు అని తెలుపుతూ , అటు వంటి నేరములు చేయువారు ఎవరైనా గ్రామములో ఉంటే వారి వివరములను వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు గాని, స్థానిక ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి సెల్ నెంబర్ 9440902428 గాని తెలిపినచో సమాచారము ఇచ్చిన వారి పేరు,వివరాలు గోప్యంగా ఉంచి , వెంటనే సదరు గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించి ,వారి పై కేసులు నమోదు చేయబడును.మరియు అందరి గ్రామ ప్రజలచే నవోదయ 2.0 కార్యక్రమము లో సాధనకై పాటుపడి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయించడం అయినది.అలాగే చింతలపూడి మండలం నామవరం గ్రామంలో ఏలూరు ఎక్సైజ్ సి . ఐ మరియు చింతలపూడి ఎక్సైజ్ సిఐ తో కలిసి ఉమ్మడిగా దాడులు నిర్వహించగా , నాటు సారా తయారీకి ఉపయోగించు 300 లీటర్ల పులిసిన బెల్లపువూట ను మరియు ఐదు లీటర్ల నాటుసారా యని స్వాధీనం చేసుకుని సదరు కేసుకు సంబంధించిన నామవరం గ్రామమునకు చెందిన బోడా రాములు అను వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేయడమైనది. ఈ దాడులు లో ఏలూరు ఎక్సైజ్ సిఐ జి, ఎస్, కె ధనరాజు, స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్, ఏలూరు ఎక్సైజ్ ఎస్సై గౌరీ శంకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




### శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా
# స్వపరిపాలన దినోత్సవం

**చిన్నారులే ఉపాధ్యాయులు...అధికారులు**

**మిర్యాలగూడ టౌన్ మార్చి 07సూర్య న్యూస్** పట్టణంలోని ఎఫ్ సి ఐ నందు శ్రీ చైతన్య పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.చిన్నారులే ఉపాధ్యాయులు,అధికారులుగా అలరించి తీర్చిదిద్దారు.చిన్నారి బాలబాలికలే ఉన్నతాధికారులుగా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా వ్యవహరించి. పరిపాలన చేసిన తీరు శ్రీ చైతన్య పాఠశాలలో జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్, ఎంఈఓ, డీఈవో, ఎమ్మార్వో, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థిని,విద్యార్థులు బాధ్యతలు వ్యవహరించి పలువురినిఆకట్టుకున్నారు.కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయి ఎదగాలని కోరారు. మా పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు కొంతమంది ఉన్న స్థాయిలోఎదిగారని.విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పిల్లల్లో సంస్కృతి సంప్రదాయాల పట్ల ఆసక్తి కనబరచేటట్టు కృషి చేసిన పాఠశాల యాజమాన్యాన్ని,ఇందుకు ప్రేరణనుఇచ్చినఉపాధ్యాయబృందాన్ని,తల్లిదండ్రులను మనసారా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఉమ,ప్రిన్సిపాల్ రవికుమార్, టీచర్లు ,ఖూన్సీ, అంజలి, కావ్యశ్రీ, అరుణ, రాధ, నస్రీన్, సుజాత, సాలేహ, రిజ్వానా, స్వాతి, భవాని, నాగమణి, సైదులు, గిస్టలు కోటయ్య, శివకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజలు ఆరోగ్యంగా వుంటేనే రాష్ట్రం...
# అభివృద్ధి బాటలో పయనిస్తుంది

**: ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**17 మంది లబ్దిదారులకు రూ.18 లక్షల చెక్కులు అందజేత**

**విజయవాడ మార్చి 07 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా వుంటేనే రాష్ట్రం ఆర్యోగాంధ్రప్రదేశ్ గా మారి త్వరగా అభివృద్ధి దిశలో పయనిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రగాఢ విశ్వాసమని, అందుకే అనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు చేయించుకున్న బాధితులకు ఆదుకునేందుకు పేద ప్రజల వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేస్తున్నారని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలోని విజయవాడ తూర్పు,పశ్చిమ, సెంట్రల్, తిరువూరు నియోజకవర్గాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.18 లక్షల 19 వేల 622 విలువైన 17 చెక్కులను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో అందజేశారు. లబ్ధిదారులకు చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సందేశ పత్రాలను కూడా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అందజేశారు. విజయవాడ నగర పరిధిలో పగిడిపల్లి రవితేజ కి రూ.3,76,894లు, గోక వసంతకుమారికి రూ.2,70,400 లు, మేడగర్తి స్వాతికి రూ.1,02,049 లు, వల్లభనేని రమాదేవికి రూ.1,62,000 లు, కాకర్ల సుమతి కి రూ.37,600 లు, షేక్ బాబి జాన్ కి రూ.50,000 లు, యెర్నేంటి అచ్చన్న కి రూ.65,948 లు, షేక్ కాజా కి రూ.50,603 లు, సమయమంతుల నాగ వెంకట బాల మురళీధర్ రూ.42,085 లు, సుబన్ ముల్క్ మహేష్ కి రూ.31,192 ల చెక్కులు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరయ్యాయి. తిరువూరు నియోజకవర్గంలో తెలి కృష్ణయ్యకి రూ.1,50,000లు, షేక్ రేష్మా రూ.1,02,620లు, గద్దె సక్కుబాయ్ కి రూ.1,51,791 లు, నెర్ల రామయ్య కి రూ.60,000లు, షేక్ నజీర్ రూ.25,000లు, వల్లభోజు సత్యనారాయణ కి రూ.37,292ల చెక్కులు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వైద్యం విషయంలో పేద ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిత్యం ఎంతో మంది పేదలకు వైద్యానికి అయిన ఖర్చుల్లో ఆర్థిక భాగానికి అందజేస్తున్నారని తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎంపి కేశినేని శివనాథ్ కి ధన్యవాదాలు తెలిపారు.



# రాములోరి కోటి-గోటి తలంబ్రాల కార్యక్రమం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్**


**మహబూబాబాద్ మార్చి 07 సూర్య న్యూస్:** భద్రాద్రి రాముని కి ప్రతి ఏటా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలు తయారుచేయుటకు శ్రీరామభక్తులు సర్వసన్నద్ధమై భక్తిశ్రద్ధలతో తలంబ్రాలను తయారు చేస్తారు. దానిలో భాగంగా మండలకేంద్రంలోని శ్రీ రామచంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోటి-గోటి తలంబ్రాల కార్యక్రమంలో భాగంగా రామాలయంలో గోటితో తలంబ్రాలు వలిచే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బయ్యారం మండల తహసీల్దార్ బి.విజయ పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులందరితో కలిసి స్వామి వారి తలంబ్రాలు వలిచారు.తాలంబ్రాల వలిచే కార్యక్రమ అనంతరం తహసీల్దార్ విజయ ను రామాలయ ఆలయ కమిటీ తరఫున శాలువా తో ఘనంగా సత్కరించారు.వడ్లను గోటితో వలిచి తలంబ్రాలను శుద్ధకరణతో శ్రీరామ, జయరామ,నామ స్మరణ జపం చేస్తూ తయారు చేయాలని కమిటీ వారు రామ భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణారెడ్డి, కొల్లా వెంకటేశ్వరావు, సత్తిబాబు, వైఎస్,సుదర్శన్ చార్యులు, ఉప్పలయ్య, పూర్ణిమ, శారద, సరిత, ఉషారాణి, శ్రావణి, అనూష, శైలజ తదితరులు పాల్గొన్నారు.





### జగన్మాత సన్నిధిలో వైభవంగా
# నిత్య పూజలు

**విజయవాడ మార్చి 07 సూర్య న్యూస్** విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రీతిపాత్రమైన శుక్రవారం పురస్కరించుకుని భక్తులు వివిధ ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు.లక్ష కుంకుమార్చన, చండీ యాగం, శ్రీ చక్ర నవావర్చన, శాంతి కళ్యాణం పూజల్లో విశేషీతిలో భక్తులు పాల్గొన్నారు. కొండదిగువ నుండి ఏర్పాటు చేసిన ఉచిత బస్ సదుపాయం ఉపయోగించుకుని భక్తులు ఇంద్రకీలాద్రి చేరుకున్నారు. వృద్ధులు, వికలాంగుల నిమిత్తం ఏర్పాటు చేసిన బ్యాటరీ వాహనాల ద్వారా ఓం మలుపు నుండి ప్రోటోకాల్ ఆఫీస్ వరకు వృద్ధులు,వికలాంగులకు ఉచితంగా కల్పించిన రవాణా సదుపాయం భక్తులకు ఉపయోగపడింది.దర్శనం అనంతరం దేవస్థానం అందిస్తున్న ఉచిత ప్రసాదము, నిత్య అన్నప్రసాదమును భక్తులు భక్తి శ్రద్ధలతో స్వీకరించారు.







### టిబి వ్యాది వ్యాప్తి నియంత్రణకు...
# టిబి రోగుల సహకారం ఎంతో ముఖ్యం

**టి బి వైద్య విభాగం అధికారుల విజ్ఞప్తి**

**విజయవాడ మార్చి 07 సూర్య న్యూస్** టి బి వ్యాప్తి నియంత్రణకు టి బి రోగులు సహకారం ఎంతో ముఖ్య మని టి బి వైద్య విభాగం అధికారులు విజ్ఞప్తి చేశారు.వైయస్సార్ (జక్కంపూడి) కాలనీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో శుక్రవారం 8, 9 తరగతి విద్యార్థులకు వరల్డ్ టీ బి డే సందర్భంగా టి బి నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి బి వైద్య విభాగం అధికారులు, సిబ్బంది.పైదిరంగా ప్రజలకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. టి బి అంటు వ్యాదేనని ప్రాణాంతక వ్యాధి కాదని, దాని నియంత్రణకు ప్రభుత్వం వైద్యులతో పాటుగా టి బి వ్యాధిగ్రస్థులు కూడా బాధ్యత వహించాలని టి బి సిబ్బంది పిలుపునిచ్చారు. టీబీ వ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాప్తి చెందే విధానం, వ్యాధి యొక్క చికిత్స విధానం, పోషకాహారం గురించి వివరించారు. అలాగే టి బి రోగులకు ఔషధాలతో పాటుగా వారి పోషకాహారం కోసం



కేంద్ర ప్రభుత్వం ప్రతి నెలా రోగుల బ్యాంకు ఖాతాల్లో రూ 1 వెయ్యి జమ చేస్తోందని వివరించారు. కానీ ప్రతి రోగికి తప్పనిసరి గా జాతీయ బ్యాంకు లో ఖాతా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దినేష్ , తిరుపతమ్మ , లీలా కుమార్ ,



విజయవాడ కొత్తపేట టీబీ యూనిట్ సిబ్బంది సూపర్వైజర్ ప్రాన్సిస్, హెల్త్ విజిటర్స్ లలిత కుమారి, రమీజ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాల దగ్గర డబ్బులు వసూళ్లు చేస్తే

# చర్యలు తీసుకుంటాం



**ఆలూరు మార్చి 07 సూర్య న్యూస్ :** మండలంలో మహిళా గ్రూపు సంఘాల లకు బ్యాంకు రుణాలు ఇచ్చేటప్పుడు గ్రూపు సంఘాలు వెలుగు సిబ్బందికి డబ్బులు ఇవ్వవద్దని వెలుగు సిబ్బంది ఎవరైనా తమని డబ్బు ఇవ్వాల్సిందే అంటే తన దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటామని శుక్రవారం ఏపీఎం ఆంజనేయులు తెలిపారు.

ప్రధానమంత్రి జన ఔషధ మందులను

# సద్వినియోగం చేసుకోండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల మార్చి 07 సూర్య న్యూస్ :** ప్రధానమంత్రి జనరిక్ ఔషధ మందుల దుకాణాల ద్వారా తక్కువ ధరకే లభ్యమయ్యే నాణ్యమైన మందులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. కేంద్ర ప్రభుత్వ జన ఔషధ దివస్ సందర్భంగా శుక్రవారం నంద్యాల పట్టణంలోని రైతు నగర్ లోని జనరిక్ మందుల దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాల ద్వారా తక్కువ ధరకే బ్రాండెడ్ కంపెనీల మందులను అందుబాటులో ఉంచుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన మంచి బ్రాండెడ్ కంపెనీల ద్వారా తయారుచేసిన మందులను జనరిక్ మందుల దుకాణాల్లో ఉంచడం జరుగుతుందన్నారు. సాధారణంగా బిపి, షుగర్ ఉన్నవాళ్లకి ఇతర షాపుల్లో నాలుగైదు వేల రూపాయలు అయ్యే మందులు జనరిక్ మందుల దుకాణంలో అతి తక్కువధరకేమందులులభ్యమవుతాయన్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య విద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ కలెక్టర్ వెంట ఉన్నారు ఉన్నారు.






మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

# బాలకృష్ణ అభిమాని మాధవ స్వామి




**డోన్ మార్చి 07 సూర్య న్యూస్** పట్టణంలోని కే ఈ.కృష్ణమూర్తి నగర్ కాలనీకి చెందిన చాకలి రంగన్న అనారోగ్యంతో మృతి చెందాడాన్న విషయం తెలుసుకున్న డోన్ బాలకృష్ణ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మాధవస్వామి అతని మృతదేహానికి నివాళులర్పించి రంగన్న భార్య కమ్మక్క,కుమారుడు మనోహర్ లకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశాడు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అసోసియేషన్ ఆధ్యక్షుడు హుస్సేన్ పీరా,కన్వీనర్ చంద్రశేఖర్,బాలకృష్ణ ఆభిమానులు రామనాయుడు, నాగరత్నం,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విజ్ఞాన్ స్కూల్ మహిళా టీచర్లకు సన్మానం

స్త్రీలంటే చులకన లేని సమాజం రావాలి : విజ్ఞాన్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 07 సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో శుక్రవారం స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థలలో




స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి అధ్యక్షతన ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకాశంలో సగం గా ఉన్న మహిళలకు అవకాశాలు కూడా పురుషులతో సమాన స్థాయిలో కల్పించాలని , లింగ వివక్ష లేని సమాజం కావాలని , సమాన పనికి సమాన వేతనం మహిళలకు చట్ట సభలలో రిజర్వేషన్లు , విద్యావకాశాలు ,ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాల ద్వారా మహిళా సాధికారత జరుగుతుందని , నేటికీ ప్రపంచంలో మహిళను చులకనగా ,అబలగానే చూస్తున్నారని , అనేక రకాల దాడులు జరుగుతున్నాయని నిరోధించటానికి పటిష్టమైన చట్టాలు రావాలని, నేడు ఏ రంగంలో చూసిన మగవారితో సమానంగా విమానయాన రంగం , సైన్యం , పోలీసు , వ్యాపారం , రాజకీయం ఇలా ప్రతి రంగం లోనూ మగవారితో సమానంగా పోటీ పడుతున్నారని, ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకొనే ఈ రోజులలో కూడా మహిళా ఇంకా వివక్షకు గురవుతూనే ఉందని , గతంతో పోలిస్తే ఈ వివక్ష చాలా వరకు తగ్గినప్పటికీ ఇంకా పూర్తిగా సమసిపోవలసిన అవసరం ఉందని ఆమె తెలియజేసారు. కార్యక్రమంలో స్త్రీ నిర్వర్తించే వివిధ భాధ్యతలను తెలియజేస్తూ వివిధ రూపాలలో విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విజ్ఞాన్ స్కూల్ రెండు బ్రాంచిలలో ఉన్న సుమారు 40 మంది మహిళా ఉపాధ్యాయురాళ్లను శాలువాతో సత్కరించారు.

జిల్లా ఆంధత్వనివారణ సంస్థ సహకారంతో..

# లింగాల హైస్కూలు విద్యార్థులకు కంటిఅద్దాల పంపిణీ

అంధత్వనివారణ మనందరి బాధ్యత ...లింగాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సుభాషిణి

**లింగాల మార్చి 07సూర్య న్యూస్:** సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు అటువంటి ప్రాముఖ్యంగల కళ్ళను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీలను నిత్యంచూస్తూ, కంటిపై ఒత్తిడి పెరిగి, అంధత్వం, దృష్టిలోపాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, కనుక కంటిని ఎక్కువ శ్రమపెట్టకుండా, సరైన పౌష్టికాహారమైన కోడిగుడ్లు, మాంసం, చేపలు,ఆకుకూరలు, క్యారెట్ వంటి కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలని, తద్వారా దృష్టిలోపాలను నివారించేందుకు అవకాశం ఉందని లింగాల ప్రాథమికఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుభాషిణి పేర్కొన్నారు. జిల్లాఅంధత్వనివారణ సంస్థ ఆధ్వర్యంలో ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కడపఆంధత్వ నివారణ సంస్థ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, గతంలో స్క్రీనింగ్ శిబిరంలోగుర్తించిన దృష్టిదోషాలు గల విద్యార్థులకు కంటిఅద్దాలను ఉచితంగా పంపిణీచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బ్లైండ్ కంట్రోల్ సొసైటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న



దాదాపు నాలుగుకోట్లమంది అంధులలో కోటి మందికి పైగా భారతదేశంలోనే ఉన్నారని, అందులో 26 శాతం 15 ఏళ్ల లోపు చిన్నారులేనని, ప్రపంచఆరోగ్యసంస్థ, ఆంధ్రప్రదేశ్ అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ క్లబ్ వంటి స్వచ్ఛందసంస్థల నిర్విరామ కృషితో కొంతవరకు అందత్వాన్ని తగ్గించి, వారిసమస్యలను నివారిస్తున్నారని, తగిన ముందు జాగ్రత్తలు తీసుకుంటే దృష్టిలోపాలను 80 శాతంవరకు ముందే అరికట్టవచ్చునని, తమ జిల్లాఆంధత్వనివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ప్రభుత్వపాఠశాలలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించి, దృష్టిదోషం ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి అవసరమైన శస్త్రచికిత్సలు, వైద్య చికిత్సలు, కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు కంటిఅద్దాలను వైద్యాధికారులు, ఇన్చార్జి హెడ్మాస్టర్ సురేష్ రెడ్డి తదితరుల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లింగాల ప్రభుత్వఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సుభాషిణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం,బాధ్య ప్రధానోపాధ్యాయులు గజ్జల సురేష్ రెడ్డి, దివ్యాంగుల ప్రత్యేకవిద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వైద్యఆరోగ్య సిబ్బంది కుసుమకుమారి, ఆసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

మోల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

# మహిళా దినోత్సవం వేడుకలు

**మణుగూరు మార్చి 07 సూర్య న్యూస్:** మండల పరిధిలోని గుట్ట మల్లారం గ్రామపంచాయితీ లో గల మోల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముందస్తుగా శు



క్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తహశీల్దార్ వేమిరెడ్డి రాఘవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని హితవుపలికారు. మహిళలను అందరూ గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడుతాయని చెప్పారు. మహిళలు ఆత్మరక్షణ కోసం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

చిన్నారులకు బియ్యం...

# నిత్యవసర సరుకులు పంపిణీ

**ఉదయగిరి మార్చి 07సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రపురం గ్రామంలో మహిమ వర్షిప్ చర్చ్ ఆవరణం నందు చిన్నారులకు నిత్యవసరకులు మరియు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, పాస్టర్ జాషువా డానియల్ సండే స్కూల్ చిన్న పిల్లలు, పేద పిల్లలు, అనాథ పిల్లలు ఉన్నారని, వారికి నిత్యవసరుకులు మరియు బియ్యం పంపిణీ చేయాలని ఆయన తెలిపారని అన్నారు. వెంటనే స్పందించి ఈఎంసీ ఫౌండేషన్ ద్వారా శుక్రవారం చిన్నారులకు బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని తెలిపారు. అలాగే చిన్న వయసు నుంచి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని, మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.




మహిళా చట్టాలపై విద్యార్థినులకు

# అవగాహన కల్పించిన డి.ఎస్.పి

**ఆళ్లగడ్డ మార్చి 07 సూర్య న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో శుక్రవారం సాయంత్రం మహిళా దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థినిలకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ ఈ పాఠశాలలో ముఖ్య అతిథిగా అలగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ పాల్గొని మాట్లాడుతూ రోజుకు పెరిగిపోతున్న సాంకేతికతను అడ్డం పెట్టుకొని అమ్మాయిలపై లైంగిక వేధింపులు జరుగుతున్న పరిస్థితుల్లో ఉన్నాయని అమ్మాయిలు వీటిపై అవగాహన పెంచుకొని ధైర్యంగా ఎదుర్కోవాలని ముఖ్యంగా మానసిక దృఢత్వం కలిగి ఉండాలని డిఎస్పి ప్రమోద్ గారు సూచించారు అనుకోని విపత్తుల ఎదురైనప్పుడు వెంటనే పోలీస్ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు తిరుపతికి చెందిన ప్రముఖ ఐఐటి సైకాలజిస్ట్ డాక్టర్ నీరజ విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో అపూష్ మా సంఘం అధ్యక్షుడు అమీర్ భాష పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.





ఆరోగ్య సమస్య అడిగి తెలుసుకున్న

# కత్రిమల చెన్నకేశవరెడ్డి

**పామిడి మార్చి0 7 సూర్య న్యూస్** మండల పరిధిలో సొరకాయల పేట గ్రామానికి చెందిన ఆర్ లక్ష్మీనారాయణ రెడ్డి ఆర్ కృష్ణారెడ్డి బైపాస్ సర్జరీ చేయించుకుని సొంత గ్రామం సొరకాయల పేట గ్రామంలో స్వగృహంలో ఉన్నది తెలుసుకొని జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ కత్తిరిమల చెన్నకేశవరెడ్డి పరామర్శించే ఆరోగ్య సమస్య అడిగి తెలుసుకున్నాడు వైద్యులు ఇచ్చిన మందులు సక్రమంగా వేసుకుని ఉండాలి ఎందుకంటే ఆరోగ్యంగా ఉన్నప్పుడు ఎక్కువ సమస్య లేకుండా ప్రశాంతంగా ఉండండి అని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో కండ్లపల్లి సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి నగేష్ యాదవ్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ సందర్శించిన

# కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు








**ఆత్రేయపురం మార్చి 07 సూర్య న్యూస్ :**

ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు సందర్శించారు. వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్ కు వచ్చిన ఎస్పీకి ఎస్ ఐ ఎస్ రాము, స్వాగతం పలికారు. అనంతరం సిబ్బంది నుండి గౌరవ వందనం అందుకున్నారు. అదేవిధంగా సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం పరిచారు. స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ అనుమానితులను స్టేషన్ పిలిపించి మాట్లాడారు. మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళా పోలీస్ సేవలను గుర్తు చేసి మహిళా సిబ్బందిని అభినందించారు. కానిస్టేబుల్ బ్లస్సింగ్ సేవను గుర్తించి క్యాష్ రివార్డ్ అందజేశారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు రికవరీ చేసిన ఫోన్లను వారికి అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఎస్పీ కృష్ణారావు మాట్లాడారు. మండలంలో శాంతిభద్రతలకు ప్రత్యేక నిఘా ఉంచమన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో పోలీస్ సిబ్బంది పర్యవేక్షిస్తారని, అసాంఘిక కార్యక్రమాలకు, అడ్డుకట్ట వేసేందుకు, ముత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించుటకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే మండలంలో క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా గ్రామంలో తిరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలన్నారు. అలాగే వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఎస్పీ వెంట కొత్తపేట డివిజన్ డిఎస్పి సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై అశోక్ ఉన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## శివ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా

# వృద్ధులకు అన్నదానం



**లింగాల మార్చి 07సూర్య న్యూస్** మండలంలో నీ ఇప్పట్ల గ్రామ సమీపంలోనిశ్రీ లీలావతి చారిటబుల్ ట్రస్ట్ లో లింగాల కొమ్మ మహేశ్వర్ రెడ్డి కుమారుడు కీర్తిశేషులు కొమ్మ శివ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాజశేఖర్, మహేశ్వర్ రెడ్డి మరి కొంతమంది పాల్గొన్నారు.

## డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**కావలి మార్చి 07 సూర్య న్యూస్** స్థానిక డి.బి. ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంజనీరింగ్ కళాశాల







కరస్పాండెంట్ దామి శెట్టి సుధీర్ నాయుడు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి రమేష్ బాబు లేడీ ఫ్యాకల్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళల రక్షణ గురించి వక్తృత్వ పోటీలను, మ్యూజికల్ చైర్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూఅంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతీ సంవత్సరం మార్చి 8న జరుపుతారు అని ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు అని తెలిపారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది అని ఆయన తెలియజేశారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి .వి. రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు చాలా అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి సమస్యనైనా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు. కళాశాల లేడీ ఫ్యాకల్టీ మాట్లాడుతూ విద్యార్థుల్ని ఉద్దేశించి మహిళల రక్షణ గురించి ప్రస్తుతం అనేక చట్టాలు హెల్ప్ లైన్ నంబర్స్ ఆప్స్ అందుబాటులో ఉన్నాయని స్వీయ రక్షణ కోసం సందర్భాన్ని బట్టి వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు , కళాశాల ప్రిన్సిపాల్డాక్టర్ టి .వి రావు , కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్,విద్యార్థినిలు, ఆల్ డిపార్ట్మెంట్ లేడీ ఫ్యాక్టరీ పాల్గొన్నారు.

## వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా

# నీటి సమస్య తలెత్తకూడదు

### సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నీరు సమృద్ధిగా ఉండే విధంగా చర్యలు తీసుకోండి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు మార్చి 07 సూర్య న్యూస్** వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కర్నూలు



నగరపాలక సంస్థ ఎస్ఈ ని ఆదేశించారు. శుక్రవారం కర్నూలు నగర శివార్ల లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో ఉంది? సుంకేసుల నుండి నీటిని డ్రా చేసుకుంటున్నారా?సుంకేసులలో ఎన్ని టీఎంసీల నీటి లభ్యత ఉంది? నీటి ఎద్దడి లేకుండా తగినంత నీరు ఉందా ?అని కలెక్టర్ కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ ని ఆరా తీశారు. జిల్లాలో నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 200 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, ప్రస్తుతానికి సుంకేసులలో 0.8 టిఎంసి ల నీటి లభ్యత ఉందని, సుంకేసుల నుండి నీటిని కూడా డ్రా చేసుకుంటున్నామని కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ కలెక్టర్ కి వివరించారు.. నీటి సమస్య ఏర్పడకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, ఈఈ శేషసాయి, డిఈ నరేష్, డిఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయమహిళా దినోత్సవం సందర్భంగా

# బుచ్చిరెడ్డిపాలెం విచ్చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**బుచ్చిరెడ్డిపాలెం మార్చి 07 సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విచ్చేశారు. మహిళలందరూ ఘనంగా





స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మహిళలని గౌరవించాలని అన్ని రంగాల్లో మహిళలందరినీ ముందడుగు వేయాలని ప్రతి ఒక్కరూ విలువలతో కూడిన జీవితాన్ని సాగించాలని అన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలకి చంద్రబాబు నాయుడు పెద్దపేట వేశారని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లేకపోతే ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేనని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు. నన్ను ఎప్పుడు ప్రోత్సహిస్తుంటాడని. మహిళలందరకు ఆ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# కర్ణాటక జలచౌర్యాన్ని అరికట్టండి

### కర్నూలుకు తాగు నీటిని అందించండి - తెదేపా రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి నారాయణరెడ్డి

**ఆలూరు (రూరల్) మార్చి 07 సూర్య న్యూస్:** కర్ణాటక జలచౌర్యాన్ని అరికట్టి, కర్నూలు జిల్లాకు తాగునీటిని అందించాలని రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్ణాటక ఎల్ఎల్సి అధికారుల ప్రోద్బలంతోనే కర్ణాటకవాసులు అక్రమంగా కర్నూలు జిల్లాకు రావలసిన నీటిని దోచుకుంటున్నారని, దీనిపై బళ్లారి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవటం లేదని యద్దేవ చేశారు. అంతేకాకుండా వేసవి సమీపిస్తున్న వేళ



తుంగభద్ర జలాశయంలో నీరు కూడా ఇంకిపోవస్తుందని, అయితే కర్ణాటక వాసులు మాత్రం ఆంధ్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన ఎర్రగుడి వద్ద కాలువపై అక్రమంగా పైపులైన్లు వేసి నీటిని మళ్లించుకొని పెద్దపెద్ద చెరువులలో నిలువ చేసుకుంటున్నారని దీనిపై ఇప్పటిదాకా అటు కర్ణాటక అధికారులు గానీ ఇటు ఆంధ్ర అధికారులు గానీ చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఇదిలా ఉండగా ఆలూరు నియోజకవర్గం లో తాగునీటికి సైతం ప్రజలు అలమటిస్తూ నెలలో రెండుసార్లు మాత్రమే కుళాయిల ద్వారా నీటిని వదులుతున్నారని ఇంతగా నీటి అవస్థలు ఇక్కడ ఏర్పడుతుంటే, అక్కడ కర్ణాటక వాసులు మాత్రం ఏదేచ్ఛగా ఎవరు ఏమన్నా తమకు మాత్రం ఎందుకంటూ, ఆంధ్రకు రావలసిన నీటి వాటాను మోటార్ల సహాయంతో జలచౌర్యానికి పాల్పడడం చూస్తుంటే కర్నూలు జిల్లా వాసుల మొర ఎవరు వింటారు అన్న రీతిలో ఉన్నారని దీనిని వెంటనే ఖండించకపోతే తమ నుండి ఆందోళన తప్పదని అధికారులకు హెచ్చరించారు. అంతేకాకుండా ఎల్ ఎల్ సి కాలువ నుండి ప్రవహించే నీరు జిల్లాలో కర్నూలు వరకు అందాలనే అయితే ఇలాంటి జలచౌర్యాలు ఎక్కువ కావడంతో కర్నూలు వెళ్లాల్సిన నీరు కాస్త ఎమ్మిగనూరుకే పరిమితం అవుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి కర్ణాటక జలచౌర్యాన్ని అరికట్టకపోతే రైతుల నుండి తీర్థయత్తున ఆందోళన తప్పదని హెచ్చరించారు.

# పేదల ఆప్తుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

### ముఖ్యమంత్రి సహాయనిధి 2237533 చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం మార్చి 07 సూర్య న్యూస్ :** పేదలకు ఆప్తుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



కొనియాడారు. వైద్యం ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న పలువురికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఆకుల రామకృష్ణ తో కలిసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ మొత్తం 2237533 అక్షరాల ఇరవై రెండు లక్షల ముప్పై ఏడు వేల అయిదు వందల ముప్పై మూడు రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంతి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. పేదలను ఆదుకోవడంలో గాని,అండగా ఉండటంలో గానీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ టిడిపి అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు, ఆత్రేయపురం టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, అమలాపురం తెలుగు యువత చిలువూరి సతీష్ రాజు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట నమోదు కార్యక్రమము పై జాయింట్ కలెక్టర్

# రైతులతో ముఖాముఖి

**చిలమత్తూరు మార్చి 07 సూర్య న్యూస్ :** మండల పరిధిలో నీ దెమకేతేపల్లి, మొరసలపల్లి మరియు సోమగట్ట గ్రామాలలో రబీ 2024-25 ఈ క్రాప్ (పంట నమోదు) మీద



జాయింట్ కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేయడం జరిగినది. ఈ తనిఖీలలో భాగంగా దెమకేతేపల్లి గ్రామంలో శ్రీ అంజినప్ప, ఖాతా నెం: 518, సర్వే నెం.2405 లో వేసిన వరి పంట వివరాలను తనిఖీ చేయడం జరిగినది. తర్వాత మొరసలపల్లి గ్రామంలో శ్రీనివాస రెడ్డి, ఖాతా నెం: 392, సర్వే నెం.259-4 లో వేసిన ఉల్లి పంట వివరాలు అలానే సోమగట్ట గ్రామంలో వెంకట రెడ్డి, ఖాతా నెం: 566, సర్వే నెం.46-1 లో వేసిన మొక్కజొన్న పంట వివరాలను తనిఖీ చేయడం జరిగినది. పై రైతులతో ఈ - క్రాప్ బుకింగ్ విధానం మరియు పంట దిగుబడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యవేక్షణ భాగంగా హిందూపురం ఏ డి ఏ. అల్తాఫ్ అలీ ఖాన్ , చిలమత్తూరు తహశీల్దార్ వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ ఆర్ ఎస్ కె సహాయకులు వి. ఆర్. ఓ లు సర్వేయర్స్, రైతులు పాల్గొన్నారు.

## మహిళలను గౌరవించడం

# మన బాధ్యత

### క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ధైర్యాన్నిస్తాయి:డిటిసి ఎ మోహన్

**విజయవాడ మార్చి07 సూర్య న్యూస్** నిత్యం ఒత్తులతో సతమతమవుతున్న మహిళలు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందుతారని ఉల్లాసంతో పాటు మానసిక ధైర్యాన్ని ఇచ్చే




విధంగా క్రీడలు తోడ్పడతాయని డిటిసి ఎ మోహన్ అన్నారు. స్థానిక బందరు రోడ్డు లోని డీటీసీ కార్యాలయంలో శుక్రవారం సాయంకాలంనాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను శాఖ ఉద్యోగిణిలతో కేక్ కటింగ్ చేయించి ఆటపాటలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంనకు జిల్లా డీటీసీ ఎ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా రవాణా శాఖలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులతో ప్రభుత్వ నర్సింగ్ మహిళ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీదేవి జడ్జిగా వ్యవహరించి ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిసి ఎ మోహన్ మాట్లాడుతూ ఒకపక్క కుటుంబంతో మరోపక్క ఉద్యోగంతో అలుపు లేకుండా బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళలు క్రీడలో పాల్గొని మనోధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని పొందే విధంగా ఉండాలన్నారు. నేడు మహిళలు విద్య, రాజకీయాలు, మీడియా, కళలు, సంస్కృతీ, సేవా విభాగాలు, విజ్ఞాన, సాంకేతిక రంగాలు వంటి అన్ని రంగాలలో మహిళలు ముందుంటున్నారని దేశ రాజకీయాల్లో కూడా ఉన్నతమైన పదవులను చేపట్టారని, మహిళల్లో ఉన్న ఆత్మ విశ్వాసమే వాళ్ళ యొక్క విజయాలకు కారణాలని డిటిసి అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా అవకాశాలు పొందేస్థాయికి రావడం, మహిళలల్లో ఉన్న ఆత్మ విశ్వాసమే కారణమని ఆయన పేర్కొన్నారు. మహిళలను గౌరవించేవిధంగా ప్రతిఒక్కరు నడవాలన్నారు. మహిళలను గౌరవించడం అంటే మన దేశ సంస్కృతిని గౌరవించుకోనట్లేనని డిటిసి అన్నారు. రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం రాజుబాబు మాటా్లడుతూ మహిళలు ఇల్లుకె పరిమితం కాకుండా నేడు అన్ని రంగాల్లోనూ మందుంటున్నారన్నారు. ఒకవైపు ఇళ్లను, పిల్లలను కుటుంబానికి చూసుకొంటూ మరొక్క వైపు ఉద్యోగినిగా, అధికారిణిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి మెప్పించడం ఒక స్త్రీ కే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు రాజుబాబు తెలియజేసారు. ఆటల్లో గెలుపొందిన విజేతలకు డిటిసి మోహన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్టీఓ ఆర్ ప్రవీణ్, వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు సత్యనారాయణ, అబ్దుల్ సత్తార్, చంద్రకళ, జి ఉష సుందరి, ,మహిళా ఉద్యోగినిలు భవాని, అరుణ,, దివ్య, భాగ్యం, భావన, సుమ, రమాదేవి, సరస్వతి పాల్గొన్నారు.

# ధాన్యం మద్దతు ధర కంటే తక్కువకు కొంటే మిల్లర్ల పై చర్యలు

### రైతులు ఆందోళన చెందవద్దు..ప్రభుత్వం తోడుగా ఉంటుంది

### 24 గం. నుండి 48 గం. లోపు చెల్లింపులు... 1.75 లక్షల విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేసి 1.66 లక్షలు ఇప్పటికే చెల్లింపు .

### రైతులు ధాన్యం నిల్వ ఉంచుకునేందుకు అందుబాటులో 40 గోడౌన్లు ...జిల్లాలో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు:కలెక్టర్ఆనంద్

**నెల్లూరు మార్చి07 సూర్య న్యూస్** ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం మద్దతు ధర కంటే తక్కువకు కొంటే మిలర్లపై చర్యలు తీసు కుంటామని కలెక్టర్ ఒ . ఆనంద్ అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు అనవసర ఆందోళనకు గురి కాకుండా రైతు సేవా కేంద్రాలను వినియోగించుకుని ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పొందవలసినదిగా జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ రైతులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జాయింట్ కలెక్టర్ కార్తీక్ తో కలసి కలెక్టర్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, సంబంధిత రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ను రైతులకు చెల్లించాల్సిందేనన్నారు. అంతకంటే తక్కువకు కొనుగోలు చేస్తే ఆయా దళారులు, వ్యాపారుల పై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. మిల్లర్లు పై కేసులు పెట్టే వరకు పరిస్థితి ని తీసుకురావద్దన్నారు. రైతులు, వ్యాపారులు, ఉభయులు నష్టపోకుండా ప్రభుత్వానికి మంచి ప్రభుత్వం సేకరించిన బియ్యాన్ని ప్రభుత్వ హాస్టళ్లకు, మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల నుండి 48 గంటల లోపు డబ్బు వారి అకౌంట్ల లో ఖచ్చితంగా జమ అవుతాయన్నారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యానికి సంబంధించి ఒక కోటి 76 లక్షలకు గాను, ఒక కోటి 66 లక్షలు 24 గంటల్లోనే జమ



చేసామన్నారు. ఇప్పటివరకు 700 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించామని, రాబోయే కొద్ది రోజుల్లో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం గా నిర్ణయించామన్నారు. గత 3-4 సంవత్సరాలుగా జిల్లాలో ప్రాక్యూర్మెంట్ లేదని, దాని వల్ల కొంత అవగాహన తక్కువగా ఉందన్నారు. మండల స్థాయిలో రైతులకు అవగాహన కలిగించేందుకు తహసీల్దార్, ఎంపిడిఓ ల సారధ్యం లో సమావేశాలు ఏర్పాటు చేయాలని, ప్రతి సచివాలయ కేంద్రం గా 50 మంది రైతులతో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఆదేశించామన్నారు. జిల్లాలోని 105 రైస్ మిల్లుల వద్ద రెవిన్యూ సిబ్బందిని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద సచివాలయ సిబ్బందిని అందుబాటులో ఉంచా మన్నారు. అలాగే తేమ శాతం గురించి రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు జిల్లాలో 40 బహుళార్థ సాధక గోడౌన్ల ను, వ్యవసాయ మార్కెట్ యార్డ్ లను నిల్వ ఉంచుకునేందుకు అందు బాటులో ఉన్నాయన్నారు. హమాలి, గోనె సంచులు, రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. రైతులు సొంతంగా రవాణా చేసుకుంటే ఆయా చార్జీలను సైతం చెల్లిస్తామన్నారు. రైతులు ధాన్యం కోతల తేదీలను ముందుగా కొనుగోలు కేంద్రాల వారికి తెలియజేసి షెడ్యూల్ చేయించుకుంటే ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మకాలు సాఫీగా జరుగుతాయన్నారు. మిల్లర్లు ఇప్పటికే 20 కోట్ల వరకు బ్యాంక్ గ్యారెంటీలు చూపించా రన్నారు. గోనె సంచులను అందుబాటులో ఉంచాలన్నారు. బ్యాంక్ గ్యారెంటీలు చూపి వెంటనే కొనుగోళ్లు ప్రారంభించిన వారికి ప్రభుత్వం తరఫున సహకారం ఉంటుందన్నారు. జిల్లాలో 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని,1.5 లక్షల టన్నుల స్థానికం గా వినియోగిస్తారని ,మిగిలినది మార్కెట్ కు వస్తుందన్నారు. జిల్లాలో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సిబ్బంది కి శిక్షణ ఇచ్చామన్నారు. రైతులకు అన్ని వేళలా ప్రభుత్వం తోడుగా ఉంటుందని, ఎటువంటి భయాందోళనలకు గురి కావద్దని కోరారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మహిళలకు
# రూ.163.94 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 07 సూర్య న్యూస్** జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు రూ.163 కోట్ల రూపాయల మెగా చెక్కులను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యం ఆర్ సి కన్వెన్షన్ హాలులో ఘనంగా నిర్వహించే మహిళా దినోత్సవం పురస్కరించుకొని డిఆర్డిఏ బ్యాంకు లింకేజీ ద్వారా 7040 మంది పొదుపు గ్రూపు సభ్యులకు రూ. 57.92 కోట్ల రూపాయలు , స్త్రీ నిధి ద్వారా 3836 మంది సభ్యులకు రూ 18.36 కోట్ల రూపాయలు, స్త్రీ నిధి-HD లోన్స్ ద్వారా 400 మంది సభ్యులకు 2.30 కోట్ల రూపాయలు, ఉన్నతి & PM-AJY ద్వార 81 మంది సభ్యులకు 1.12 కోట్ల రూపాయలు, ఉన్నతి 2024-25 %ూజుూా ఉుూా% లోన్స్ ద్వారా 2789 మంది సభ్యులకు రూ 13.97 కోట్ల రూపాయలు, VRF లోన్స్ ద్వారా 40 మందికి 20 లక్షల రూపాయలు, %జ×ఖీ% లోన్స్ ద్వారా 120 మందికి 60 లక్షల రూపాయలు, %ఖీూా% లోన్స్ ద్వారా 160 మంది సభ్యులకు 82 లక్షల రూపాయలు,ఎస్ హెచ్ జి సేవింగ్స్ విత్ డ్రా కు సంబంధించి 1000 మంది సభ్యులకు 6 కోట్ల రూపాయలు డి ఆర్ డి ఎ ద్వారా మొత్తం 101.29 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు,మెప్మా ద్వారా 3690 మంది ఎస్ హెచ్ జి సభ్యులకు 34.05 కోట్ల రూపాయలు, 25 మంది సభ్యులకు ఎలక్ట్రిక్ బైక్స్ (ర్యాపిడో) కొనుగోలు కొరకు గాను 31 లక్షల రూపాయలు, పీఎస్ 100 ప్రేరణ నాశక్తి కింద 4 మంది మహిళలకు 2 లక్షల రూపాయల చెక్కులను, జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఆర్పి లకు ముగ్గురిని ఎంపిక చేసి అందులో మొదటి బహుమతి 2500/-రూపాయలు, రెండవ బహుమతిగా 1500/-రూపాయలు, మూడో బహుమతిగా 1000/- రూపాయల మెప్మా వారి ద్వారా చెక్కులను అందజేయనున్నట్లు తెలిపారు. DIC వారి ద్వారా 103 మందికి పీఎం విశ్వకర్మ యోజన ద్వారా 1.02 కోట్ల రూపాయలు, 26 మందికి PMEGP ద్వారా 2.64 రూపాయలు, 1475 మందికి MSME (MUDRA&SUI ) ద్వారా 24.61 కోట్ల రూపాయల చెక్కులను DIC వారి ద్వారా పంపిణీ చేయనున్నట్లు, కలెక్టర్ తెలిపారు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మహిళా సభ్యులకు 163.94 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు.









## మహిళలు అన్ని రంగాల్లో
# ముందంజలో ఉండాలి

**చిలకలూరిపేట మార్చి 07సూర్య న్యూస్** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ చెప్పారు. అంతర్గాతీయ మహిళా దినోత్సవాన్ని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యం లో శుక్రవారం పట్టణం లోని రోటరీ కమ్యూనిటీ హాలులో ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ ఇంటికి, సమాజానికి వెలుగునిస్తున్న మహిళలు ప్రస్తుతం పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఇదే ఒరవడి కొనసాగిస్తూ మరింత ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ మహిళలు ఇంటిని దిద్దుకోవడమే గాక కొంత సామాజిక సేవా దృక్పదం కూడా కలిగిఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా సమాజసేవలో ఉన్న డాక్టర్లు కందిమల్ల జయమ్మ లావు అరుణ , మధులత లతో ప్రముఖ సేవా సంస్థ అసిస్ట్ అసోసియేట్ డైరెక్టర్ జాస్తి విష్ణు లను సన్మానించారు. 100 మంది మహిళా పారిశుధ్య సిబ్బందికి కొత్త చీరలను డాక్టర్ గట్టు రంగారావు సహకారంతో అందజేశారు. దీంతో పాటు దివ్యాంగురాలైన మహిళకు జాష్టి ప్రమీల సహకారంతో వీల్ చైర్ అందించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సెక్రటరీ నార్నే జయలక్ష్మి , క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్స్ ,క్లబ్ మెంబెర్స్ పాల్గొన్నారు.




# క్యాంపస్ సెలక్షన్ లో 22 మంది ఎంపిక

**చిలకలూరిపేట మార్చి 07సూర్య న్యూస్** స్థానిక డి ఆర్. ఎన్. ఎస్. సి. వి. ఎస్ కళాశాల ఆధ్వర్యంలో మల్టీ నేషనల్ కంపెనీలు అయినటువంటి కనెక్ట్ సొల్యూషన్ ,ఆల్డిజీ వారిచే కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరా సుజాత తెలిపారు.కనెక్ట్ సొల్యూషన్,హెచ్ఆర్ అజయ్ గోవిందరాజు కోఆర్డినేటర్ సలీంలు విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 150 మంది విద్యార్థులు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కలిగిన 22 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీ చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ కందిమళ్ల సాంబశివరావు, సెక్రటరీ ఎంవీఎస్ కుమార్ జాయింట్ సెక్రటరీ బేతంచర్ల రామకోటేశ్వరరావు కోశాధికారి బి రామలింగేశ్వర రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ బైరా సుజాత, ఏవో చుండి వెంకన్న రావులు, పాల్గొని ఎంపిక అయిన విద్యార్థులను అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.




# కూటమి ప్రభుత్వం మహిళలకు ద్రోహం చేసింది

**మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఎలాంటి శుభవార్త చెప్తారు..?..వైఎస్సార్‌సీపీ పాలనలో మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు అందించారు**

**డిప్యూటి సీఎం కి భద్రత ఎందుకు తగ్గిస్తున్నారు?...పవన్‌కల్యాణ్ ఉత్తరాంధ్రకే ఎందుకు పరిమితం అవుతున్నారు?**

**టీడీపీ కూటమి ప్రభుత్వంలో మహిళలు మానసికక్షోభకు గురి అవుతున్నారు...వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మల్లినిర్మల**

**నెల్లూరు మార్చి 08 సూర్య న్యూస్** టీడీపీ కూటమి ప్రభుత్వం మహిళలను ద్రోహం చేసిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మల్లినిర్మల అన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని డైకస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సంతోషకరమైన వార్తలను చెప్పి శుభాకాంక్షలు చెప్పదలుచుకున్నదో తెలియజేయాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని చెప్పారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. చివరికి ఎన్నికలకు ముందు ఆపధర్మ ముఖ్యమంత్రిగా ఉండి ఆసమయంలో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ చేయూత పథకం కింద లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేశారని గుర్తు చేశారు. అంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల సంక్షేమం గురించి నిరంతరం ఆలోచించి వారికోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ప్రస్తుతం ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. మహిళా దినోత్సవం రోజున మహిళలకు కొత్త పథకాలేమైనా ఇవ్వబోతున్నారా.. లేదా సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయనున్నారా.. మహిళలకు ఎలాంటి కానుకలు అందిచబోతున్నారనే విషయాన్ని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి వంటి కొత్తరకం పథకాలను ప్రవేశపెట్టారని ఇటువంటి పథకాలే తాను ప్రజలకు అందించాలన్న ఉద్దేశంతోనే చంద్రబాబునాయుడు కాపీ కొట్టి తల్లికి వందనం పేరుతో మహిళలను మోసం చేశారన్నారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ చేయూత పథకాన్ని ప్రవేశపెడితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధి అని పేరుపెట్టి ఇంత వరకు ఆ మాటే లేదని ఇప్పటికైనా మహిళా దినోత్సవం రోజున మహిళల ఖాతాలోకి ఆడబిడ్డ నిధి కింద డబ్బులు జమ చేస్తారా అని ప్రశ్నించారు. ఉచిత బస్సు అని చెప్పారే కానీ నేటికి ఆఊసే లేదన్నారు. పక్క రాష్ట్రాల్లో ప్రజా సంక్షేమ పథకాలు ఎవిధంగా అమలు చేస్తున్నారో పరిశీలించాలని మంత్రుల్ని పంపిస్తున్నామని, అమ్మ ఒడి పథకానికి రూట్‌మ్యాప్ వేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పడం చూస్తుంటే కేవలం కల్లిబొల్లి మాటలనే అర్థమవుతుందన్నారు. ఇదంతా చూస్తుంటే కూటమి ప్రభుత్వం మహిళలను నిండా




ముంచేసిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల పార్టీ అంటే తెలుగుదేశం పార్టీ అని అంటూ బీసీలకు 50సంవత్సరాలకే పెన్షన్ అని చెప్పి ఇంత వరకు ప్రవేశ పెట్టకుండా మోసం చేసిందని దుయ్యబట్టారు. వాల్మీకి బోయలు, రజకులు, వడ్డెర్లు వంటి అనేక బీసీ కులాలను ఎస్సీ, ఎస్టీ జాబితాల్లో చేర్పిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని ఈవిషయంపై అసెంబ్లీ సమావేశాల్లో ఏమైనా తీర్మానం చేశారని అని ప్రశ్నించారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వమే ఉందికదా మరి రిజర్వేషన్లకు సంబంధించి తీర్మానం గురించి ఊసే ఎందుకు ఎత్తడం లేదని సమాధానం చెప్పాలన్నారు. బాగా పనిచేస్తే ప్రజలు మరొక సారి అవకాశం ఇస్తారు కదా మరి అలాంటప్పుడు 2014లో అధికారంలో ఉన్న టీడీపీ 2019కి వచ్చేసరికి ఎందుకు ప్రజలు ఓడించారు అని ప్రశ్నించారు. ఇందుకారణం బాగా పనిచేయలేదనే కదా అర్థం అని మంత్రి నారాయణ గుర్తించుకోవాలన్నారు .వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పుడు టీడీపీకి 23సీట్లు ఉన్నాయని అసెంబ్లీలో ప్రతిపక్షం ఉండాలన్న ఉద్దేశంతోనే తమ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజాయితిగా వ్యవహరించారని గుర్తు చేశారు. అదేగనుక వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోజు కనుసైగ చేసిఉంటే 15 మంది ఎమ్మెల్యేలు వైఎస్సార్‌సీపీ వైపుకు వచ్చేవారన్నారు. ప్రస్తుతం తమ పార్టీకి 11సీట్లు ఉంటే ప్రతిక్ష హోదా ఇవ్వకూడదని ఎక్కడైనా రూల్ ఉందా అని మంత్రి నారాయణను ప్రశ్నించారు. గతంలో దొడ్డిదారిన ఎమ్మెల్సీ తెచ్చుకుని మంత్రి అయిన నారాయణ నేను చాలాబాగా పనిచేశానని చెప్పుకున్నావే మరి 2019లో ఎందుకు నిన్ను ప్రజలు ఓడించారు.. దీనికి సమాధానం చెప్పగలవా అని ప్రశ్నించారు. తమ నాయకుడు వైఎస్ జగన్ ప్రతిపక్ష హోదా ఇవ్వమని అడిగితే ఇక్కడ కుదరదు జర్మనీలో ఇస్తారని డిప్యూటి సీఎం హేళనగా మాట్లాడటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. నిన్నటి రోజున ఎవరిదో దిష్టిబొమ్మను దహనం చేస్తూ జైజగన్ అంటూ నినాదాలు చేసిన జనసేన నాయకులకు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి మానాయకుడు వైఎస్ జగన్‌ను నీవు మగాడికి ఎక్కువ అని మాట్లాడిస్తున్నారే.. నిజంగానే వైఎస్ జగన్ మగాడు కాబట్టే ఆరోజు కేంద్రాన్ని ఎదురించి ఒంటరిగా పోరాటం చేసి సీఎం కాగలిగాడని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు గడుస్తున్నా కూడా నేడు ప్రజలు పడుతున్న అవస్థలు, ఏపీలో అధికార పార్టీ నేతలు పాల్పడుతున్న దాష్టికంపైన రాష్ట్రపతి పాలన కావాలని అని ఢిల్లీగడ్డపైన నినదించిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజంగానే మగాడే అని చెప్పారు. మా పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అని ఒకసారి ఉప ముఖ్యమంత్రి అని మరొక సారి జనసేన నాయకులు చెబుతుంటారని దీనిపై మీ నాయకులకు ఒక క్లారిటీ ఇవ్వాలని, అదేవిధంగా భద్రత ఎందుకు తగ్గిస్తున్నారనే విషయంపైన అలాగే కోస్తాంధ్రాకే ఎందుకు పరిమితం అయ్యారనేదానిపైన కూడా ప్రజలకు పవన్ చెప్పాలన్నారు. మహిళలకు ఇస్తామన్న సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ఎందుకు పంగనామాలు పెట్టారో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. బడాయి బాబు మాటలు నమ్మి మోసపోయామని మహిళలు నేడు మానసికక్షోభ పడుతున్నారని చెప్పారు. మహిళలకు, బడుగు, బలహీన వార్గలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇందుకోసం వైఎస్సార్‌సీపీ తరపున ప్రజల పక్షాన నిలబడి న్యాయపోరాటం చేస్తామని ఆమె చెప్పారు.

## మహిళ కళాశాల విద్యార్థినులకు
# హిమోగ్లోబిన్, రక్త నిర్ధారణ పరీక్షలు

**హిందూపురం మార్చి0 7 సూర్య న్యూస్ :** స్థానిక ఎన్ యస్ పి యర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు హిమోగ్లోబిన్, రక్త వర్గాల నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం. ప్రగతి పేర్కొన్నారు. కళాశాల జంతు శాస్త్ర విభాగం, రెడ్ రిబన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అనంతపురం ఆర్ట్స్ కళాశాల జంతు శాస్త్ర విభాగపు అధ్యాపకురాలు డా. శ్రీదేవి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. విద్యార్థినులు మంచి పోషక ఆహారం తీసుకోవడం ద్వారా హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుకోవచ్చని సూచించారు. విద్యార్థినులకు రక్తంలో పన్నెండు నుంచి పదుహారు శాతం వరకు హిమోగ్లోబిన్ ఉండాలని తెలియజేశారు. అనంతరం దాదాపు 200మంది విద్యార్థినిల కు కళాశాల సిబ్బంది కి రక్త పరీక్షలు చేసి హిమోగ్లోబిన్ శాతాన్ని నిర్ధారించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి. వెంకటేశులు,కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ ఏ. అమరేష్, జంతు శాస్త్ర విభాగపు అధ్యాపకురాలు జమీలా కౌశర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## శ్రీ శివ లక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలపనులనుపర్యవేక్షించిన
# తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డి

**యాడికి మార్చి 05 సూర్య న్యూస్** : మండల కేంద్రము లో శుక్రవారం నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డి కుంటలో అంగళ్లు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా కుంటలో పలు వురు వ్యాపారులదారులతో మాట్లాడి అనంతరం ఆలయ కమిటీ సభ్యులను కలిసి బ్రహ్మోత్సవ వివరాలను అడిగి తెలుసుకున్నారు ఆలయ కమిటీ సభ్యులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,టి.డి.పి. మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎం.పీ.పీ వేలూరి రంగయ్య, టి.డి.పి. టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు జె.సి.అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పూర్తి పేదరిక నిర్మూలనకు
# ముఖ్యమంత్రి పిఎఫ్ పాలసీ

**-ఎంపీడీవో వెంకటరామన్**

**ఆత్రేయపురం మార్చి 07 సూర్య న్యూస్ :** ప్రజలకు మంచి ఆరోగ్యం వారు సంపదను కలిగి ఉండే విధంగా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని మండల ఎంపీడీవో వెంకట్రామన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, స్వర్ణాంధ్ర విజన్, 2047సాదనకు పది సూత్రాలు ప్రకటించారు.ఈ పది సూత్రాలతో మొదటి ముఖ్యమైన పేదరిక నిర్మూలన లక్ష్యంతో పి ఎఫ్ పాలసీ ప్రవేశపెట్టబడినదని, పీపుల్ పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్షిప్ పి.ఫోర్ తో ప్రతి ఇంటి పేదరికాన్ని అధిగమించి ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడం ఈ పి ఫోర్ పాలసీ ముఖ్య ఉద్దేశం అన్నారు.అలాగే వారు ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్న 10% వారికి సహకారం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువ వున్న 20% పేదలకు ఆర్థిక సాధికారిత జీవన ప్రమాణాలు మెరుగు పరచడమే ఈ పాలసీని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. అదే విధంగా శనివారం 08 వ తేదీన అన్ని గ్రామ సచివాలయములో ఈ సర్వే ప్రారంభమవుతుందని వెంకటరామన్ తెలిపారు.



## జనరిక్ మందుల పై అవగాహన కలిపించాలి..ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు మార్చి 07సూర్య న్యూస్ :** జనరిక్ మందుల పై అందరికీ అవగాహన కలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు. నగరంలోని ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్న జన ఔషది కేంద్రంలో నిర్వహించిన జన ఔషది దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జన ఔషది కేంద్రంలోని జనరిక్ మందులను పరిశీలించిన ఎం.పి జనరిక్ మందులను కొనుగోలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో తనకు మొదటి సారి మాట్లాడే అవకాశం ఆరోగ్యం పై వచ్చిందని, అందులో భాగంగా జనరిక్ మందుల పైనే మాట్లాడానన్నారు.జనరిక్ మందుల పై ప్రజలు అపోహలు చెందాల్సిన అవసరం లేదని.. బ్రాండెడ్ మందుల లాగానే ఈ మందులు పని చేస్తాయాన్నారు.బ్రాండెడ్ మందులతో పోల్చుకుంటే జనరిక్ మందులు అతి తక్కువ ధరలకే లభిస్తాయాన్నారు..ఇక పట్టణాలలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సైతం జనరిక్ మందుల పై అవగాహన కలిపించేలా కృషి చేయాలని అధికారులకు ఎం.పి నాగరాజు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. వెంకటేశ్వర్లు, జిలా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.శశికళ, జిల్లా ఔషధాల శాఖ ఏ.డి రమాదేవి, మరియు డ్రగ్ ఇన్స్పెక్టర్లు హరి హర తేజ, పర్వీన్ సుల్తానా లు పాల్గొన్నారు.



# ఉపాధీ హామీ పెండింగ్ బిల్లులు తక్షణమే కూలీలకు అందించండి

**: వి.వెంకటరాముడుయాదవ్**

**పెద్దవడూగూరు మార్చి 07 సూర్య న్యూస్** మండలం లోని అప్పెచెర్ల గ్రామంలో నూతనగ్రామ కమిటీ సమావేశంలో సిపిఐ మండలకార్యదర్శివెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ ఉపాదిహామీ పథకం పేదలకు వరప్రసాధిని ఉపాదిహామీ కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా నివారించాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది కానీ కూలి గిట్టుబాటుకావడము లేదు పనిచేసిన కూడా నెలల తరబడి కూలీలకు బిల్లు నగదు మొత్తం అందడం లేదు ఒకపక్క ఎండలు విపరీతంగా కాస్తున్నాయి కానీ కూలీలకు భోజన సమయంలో పసిపిల్లలుఉండడానికి నీడకోసము టెంట్ల సౌకర్యం గాని నీటి సౌకర్యం గాని మజ్జిగ సౌకర్యం గాని కల్పించడం లేదు, మరొక మెడికల్ కిట్లు గాని పనిముట్లైన గడ్డపారలు, గడార్లు, తదితర పనిముట్లు కూడా అందించడం లేదు కేంద్ర



ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉపాదీహామీ పథకం నిధులు తగ్గించుకుంటూ పోయి ఉపాధి పథకాన్ని నిర్వీర్యము చేయడానికి పూనుకుంటుంది ఇది సరైన పద్ధతి కాదని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాం. అందుకోసం ఉపాధి కూలీ 700 రూపాయలు పని దినాలు 200 రోజులు పెంచాలని ఏ గ్రామ పరిధిలో ఆ గ్రామంలోనే ఉపాధి పనులు కల్పించి వారిని ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్దవడుగూరు మండల సమితిద్వారా డిమాండ్ చేస్తున్నాం. నూతనకమిటి శాఖాకార్యదర్శి నారాయణస్వామి, సహయ కార్యదర్శి, పెద్దన్న, అల్లావలి 7మందితో కమిటి వేయడము జరిగింది. రైతుసంఘము నీయోజకవర్గ అద్యక్షులు ఆదినారాయణ,సీపీఐ మండల సహయ కార్యదర్శి, పోలారంగస్వామి, అల్లాబకాష్, శరత్, వెంకటన్న, తిరుపతినాయుడు, పెద్దన్న, లాలుబాషా,